


**ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమీ లేదు.. జరిగేది ఏమీ ఉండదు**


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




**కాలుష్య రహిత నగరంగా నెల్లూరును తీర్చిదిద్దుతాం: మంత్రి నారాయణ**


ప్రచురణ:కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 347 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 02-02-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## 2047 మిషన్ లక్ష్యాల మేరకు బడ్జెట్ ప్రవేశపెట్టాం



- త్వరలో భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ధీమా
- 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బడ్జెట్ ఉందన్న ప్రధాని

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేడు పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2026-27 కేంద్ర బడ్జెట్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ బడ్జెట్‌ను 'అద్భుత అవకాశాల రహదారి'గా అభివర్ణించారు. మిగతా 2లో

## కేవలం రాజకీయ దురుద్దేశంతోనే చంద్రబాబు ఈ ఆరోపణలు చేశారు

**'చంద్రబాబు చేసింది మహాపాపం'**

తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు కలిసిందన్న సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు పచ్చి అబద్దాలని, సీబీఐ ఛార్జిషీట్ ద్వారా ఈ విషయం వెల్లడైందని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు

దేశంలోనే ప్రతిష్టాత్మకమైన లేబొరేటరీల సాక్షిగా ఈ విషయం తేట తెల్లమైందన్న ఆయన... కేవలం రాజకీయ దురుద్దేశంతోనే చంద్రబాబు ఈ ఆరోపణలు చేశారని మండిపడ్డారు.



తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు కలిసిందన్న సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు పచ్చి అబద్దాలని, సీబీఐ ఛార్జిషీట్ ద్వారా ఈ విషయం వెల్లడైందని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. దేశంలోనే ప్రతిష్టాత్మకమైన లేబొరేటరీల సాక్షిగా ఈ విషయం తేట తెల్లమైందన్న మిగతా 2లో

## ఏపీకి క్రిటికల్ మినరల్ కారిడార్, హైస్పీడ్ రైలు వంటివి లబ్ధి చేకూరుస్తాయి

**కొత్త లక్ష్యంతో ముందుకు సాగుతాం**

రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ కేటాయింపులు : మంత్రి నారా లోకేష్

కేంద్ర బడ్జెట్‌ను స్వాగతించిన మంత్రి నారా లోకేశ్

భారత్ ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉందని ప్రశంస

పెట్టుబడులను ఆకర్షించి, ఉద్యోగాలు సృష్టిస్తామని వెల్లడి



దేశం వేగవంతమైన అభివృద్ధి, దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా సమతుల్యంగా కేంద్రబడ్జెట్ ను రూపొందించినందుకు ఏపీ మంత్రి నారా లోకేష్‌వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తూ మిగతా 2లో

## నన్ను చంపాలని చూస్తున్నారు!



- ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ ఉద్రిక్తతలు మరోసారి తారస్థాయికి చేరాయి.
- తన నివాసంపై టీడీపీ కార్యకర్తలు దాడి చేశారని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత జోగి రమేశ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.
- దాడి జరుగుతున్న సమయంలో పోలీసులు కేవలం చోద్యం చూస్తూ నిలబడ్డారని ఆయన మండిపడ్డారు.

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ ఉద్రిక్తతలు మరోసారి తారస్థాయికి చేరాయి. తన నివాసంపై టీడీపీ కార్యకర్తలు దాడి చేశారని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత జోగి రమేశ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.దాడి జరుగుతున్న మిగతా 2లో

## ఏపీ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ ఒక వరం... ఇది ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట్

- హైస్పీడ్ రైల్ కారిడార్లు, డేటా సెంటర్ల ఏర్పాటు రాష్ట్రానికి మేలు చేస్తుందని వెల్లడి
- టెక్నాలజీ, పరిశ్రమలు, పర్యాటక రంగాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత లభించిందన్న సీఎం
- రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు కేంద్ర బడ్జెట్ సహకరించేలా ఉందని హర్షం
- 2047 నాటి వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ ఉందని ప్రశంస

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూపొందించిన 'ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట్' అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు.

ఈ బడ్జెట్‌ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని, ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు అభినందనలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు.

కుప్పంలో ఆయన కేంద్ర బడ్జెట్‌పై స్పందిస్తూ, ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉందని, అభివృద్ధి ప్రణాళికలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానానికి ఈ బడ్జెట్ మరింత ఊతమిస్తుందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.

**రవాణా, టెక్నాలజీ రంగాలకు పెద్దపీట**

**పర్యాటకం, వ్యవసాయ రంగాలకు ఊతం**

**జగన్ హయాంలో నల్లచట్టం తెచ్చారు: సీఎం చంద్రబాబు**

**2047 నాటి వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ ఉంది**

**ఎక్కువ తింటే నష్టమే..**

**ఈ బడ్జెట్‌ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం**



కుప్పంలో ఆయన కేంద్ర బడ్జెట్‌పై స్పందిస్తూ, ఈ బడ్జెట్ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ఉందని, అభివృద్ధి ప్రణాళికలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూపొందించిన 'ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట్' అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. మిగతా 2లో

## ఏప్రిల్ 1 నుండి కొత్త ఆదాయపు పన్ను చట్టం అమలు

**ఆదాయపు పన్ను: బడ్జెట్‌లో పన్ను చెల్లింపుదారులకు ఊరట;**

**మోటారు ప్రమాద పరిహారం వడ్డీకి పూర్తి పన్ను మినహాయింపు**

**ఈ వడ్డీపై టీడీఎస్ కూడా రద్దు చేస్తున్నట్టు వెల్లడి**

**కేంద్ర బడ్జెట్ 2026-27లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన**

**రోడ్డు ప్రమాద బాధితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందించే లక్ష్యం**




కేంద్ర బడ్జెట్ 2026 ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని, 2047 నాటికి 'వికసిత్ భారత్', ఆత్మ నిర్భరత సాధించడానికి ఇది బలమైన పునాది వేస్తుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు. ఈ ఏడాది రక్షణ రంగానికి రికార్డు స్థాయిలో ?7.85 లక్షల కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' సాధించిన చారిత్రాత్మక విజయం తర్వాత, దేశ రక్షణ వ్యవస్థను మరింత మిగతా 2లో

## సౌదీ, ఇజ్రాయెల్‌లకు అమెరికా ఆయుధాలు



ఇజ్రాయెల్, సౌదీ అరేబియాలకు భారీగా ఆయుధాలను విక్రయించేందుకు అమెరికా సిద్ధమైంది.

ఇజ్రాయెల్‌కు 667 కోట్ల డాలర్లు, సౌదీకి 900 కోట్ల డాలర్ల విలువైన అత్యాధునిక ఆయుధాలను పెద్ద మొత్తంలో విక్రయించేందుకు ట్రంప్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

ఇజ్రాయెల్, సౌదీ అరేబియాలకు భారీగా ఆయుధాలను విక్రయించేందుకు అమెరికా సిద్ధమైంది. ఇజ్రాయెల్‌కు 667 కోట్ల డాలర్లు, సౌదీకి 900 కోట్ల డాలర్ల విలువైన అత్యాధునిక ఆయుధాలను పెద్ద మొత్తంలో మిగతా 2లో

## "పీవోకే" అధ్యక్షుడి మృతి



పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ అధ్యక్షుడు సుల్తాన్ మహమ్మద్ చౌదరి కన్నుమూశారు.

అనారోగ్య కారణాలతో ఇస్లామాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మరణించినట్లు పాకిస్థాన్ ప్రకటించింది.

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ అధ్యక్షుడు సుల్తాన్ మహమ్మద్ చౌదరి కన్నుమూశారు. అనారోగ్య కారణాలతో ఇస్లామాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మరణించినట్లు పాకిస్థాన్ ప్రకటించింది.పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ నాయకుడిగా ఉన్న సుల్తాన్ మహమ్మద్ చౌదరి మిగతా 2లో

## గతంలో అంబటి రాంబాబు గారు అనే దాన్ని... ఇప్పుడు ఆ పదానికి అర్హుడు కాదు



- చంద్రబాబుపై వ్యాఖ్యలు.. అంబటిపై కేసు పెడతామని హెచ్చరించిన హోంమంత్రి అనిత
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు అంబటి ప్రయత్నిస్తున్నారని ఆరోపణ
- కల్తీ నెయ్యి స్కామ్ నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్న అనిత

ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు మిగతా 2లో

## లడ్డూ వివాదం.. నిజాలు బయటకు వస్తే తట్టుకోలేక హింసకు దిగుతారా?

- విశాఖలో చంద్రబాబు కుటుంబం రూ.5 వేల కోట్ల విలువైన భూములను లాగేసుకుంది
- అధికార దుర్వినియోగంతో ఎంపీ భరత్‌కు రుషికొండ భూములు కట్టబెట్టారన్న జగన్
- జీవీఎంసీలో వైసీపీ కార్పొరేటర్లపై దాడులు చేసి తీర్మానం నెగ్గించుకున్నారని ఆరోపణ
- చంద్రబాబు, లోకేష్ పాలనను రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చేశారని విమర్శ
- బీసీ మహిళా మేయర్‌ను తొలగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని ఆగ్రహం
- మీ దుర్మార్గాలను ప్రశ్నిస్తే హత్యాయత్నాలు, దాడులు చేస్తారా? అని చంద్రబాబు నాయుడిపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ ఫైర్ అయ్యారు.
- మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై టీడీపీ దాడి ఘటనపై ఆయన స్పందిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.
- తిరుమల లడ్డూ ప్రసాదాన్ని అడ్డుపెట్టుకుని మీరు చేసిన కుట్ర విఫలం కావడంతో భంగపడి మా వారిపై దాడులు చేస్తారా? అని ఆరోపించారు.

**చంద్రబాబు ఆదేశాలతోనే ఇంటిపై దాడి**

**గవర్నర్ తక్షణమే జోక్యం చేసుకోవాలి**

**మీ గూండాలతో చంపాలని చూస్తారా?**

**తిరుమల లడ్డూ ప్రసాదాన్ని అడ్డుపెట్టుకుని దాడులు చేస్తారా?**

మీ దుర్మార్గాలను ప్రశ్నిస్తే హత్యాయత్నాలు, దాడులు చేస్తారా? అని చంద్రబాబు నాయుడిపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ ఫైర్ అయ్యారు.మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై టీడీపీ మిగతా 2లో

కోట్లాదిమంది భక్తుల మనోభావాలను గాయపరచినందుకు దేశవ్యాప్తంగానే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా మిమ్మల్ని చీదరించుకుంటున్నారు. క్షమాపణ చెప్పాల్సిన స్థితిలో ఉండి కూడా, మీ తప్పులను దాచి పెట్టేందుకు మళ్లీ కొత్త కుట్రలకు తెరలేపుతున్నారు.



## వెయ్యిమందితో అంబటిపై మర్డర్ అటెంప్ట్



- 'చంద్రబాబువి ఎప్పుడూ హత్యా రాజకీయాలే
- నన్ను తిట్టిన వారినే.. నేనూ తిట్టిన
- వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటివద్ద నెలకొన్ని ఉద్రిక్త పరిస్థితులపై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పందించారు.

వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటివద్ద నెలకొన్ని ఉద్రిక్త పరిస్థితులపై మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పందించారు. అమర్‌నాథ్ మీడియాతో మాట్లాడారు.రాష్ట్రంలో అసలు లా అండ్ ఆర్డర్ ఉందా? అని ప్రశ్నించారు. మిగతా 2లో

## కాంగ్రెస్ పార్టీలో చేరిన యువ నాయకులు.. బండి రమేష్



**శేరిలింగంపల్లి ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన, చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆదివారం కాంగ్రెస్ కార్యాలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. టిఆర్ఎస్ నాయకుడు మోటేపల్లి రంగమ్మోహన ఆధ్వర్యంలో కెపిహెచ్.బి కాలనీ బస్టాండ్ వద్ద జరిగిన బహిరంగ సభలో 200 మంది కార్యకర్తలు బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు .ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తే పదవులు వాటి అంతటవే వస్తాయన్నారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకుంటే కాంగ్రెస్ లోకి జరుగుతున్న ఈ వలసలు శుభ పరిణామన్నారు. ఎన్నికలలో ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు. అంతకుముందు రంగమోహన్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి ప్రభుత్వ కళాశాల నుంచి కెపిహెచ్.బి బస్టాండ్ వరకు పార్టీ కార్యకర్తలతో పెద్ద ఎత్తున ద్విచక్ర ర్యాలీ నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ రేవంత్ రెడ్డి జిందాబాద్ బండి రమేష్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** భాగీలక్ష్మి ఫౌండేషన్ ఫౌండర్ చింతలచెరువు మాణిక్య చారి ఆధ్వర్యంలో 124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వాంబే కాలనీలో ఏర్పాటు చేసిన ఉచిత యునాని వైద్య శిబిరానికి ముఖ్యఅతిధిగా డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై వైద్య శిబిరం అందిస్తున్న సేవలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బి.పి, షుగర్ వంటి అన్ని జనరల్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వైద్య నిపుణులు అందిస్తున్న సలహాలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు.దీనికి కాలనీ కమిటీ సభ్యులు కమిటీ అధ్యక్షులు. కాలనీవాసులు ఎంతగానో సహకరించారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, కాశినాథ్ యాదవ్, గోపాల్, వాంబే కాలనీ ప్రెసిడెంట్ మురళీ వైస్ ప్రెసిడెంట్ రాకేష్, చారి, రవి, శ్రీలత, మోనికా, ప్రకాష్ నిరంజన్, శేఖర్, కరుణాకర్, మహేష్, సుధాకర్. మహిళా గ్రూపు వాళ్ళు తదితరులు పాల్గొన్నారు

## కామారెడ్డి పట్టణంలో 26వ వార్డులో మొదలైన జనసేన అభ్యర్థిని పాదయాత్ర



**ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** ప్రజల సమస్యలపై పోరాటానికి నాంది పలికిన జనసేన అభ్యర్థి సరిత మానేకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మాట్లాడుతూ. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కామారెడ్డి మున్సిపాలిటీ 26 వ వార్డు నుండి జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు సరిత మానేకర్ ఆదివారం నాడు పాత్రికేయుల సమావేశంలో తెలిపారు.తన వార్డు పాదయాత్ర లో సమస్యలు ప్రస్తావిస్తూ మురికి కాలువలు ,వర్షాలకు పాడైన రోడ్లు ,వీధి లైట్ల సమస్యలను తెలుసుకున్నానని ఇలాంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయటం తన మొదటి పని అని అన్నారు. గెలిచిన తర్వాత కచ్చితంగా ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తీరుస్తూ వార్డు అభివృద్ధి కోసం పని చేయడం కోసమే కౌన్సిలర్గా పోటీ చేస్తున్నట్లు తెలిపారు.వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపించి పనులు చేయించుకొని వార్డు అభివృద్ధిలో పాలుపంచుకోవాలని తెలిపారు.జనసేన పార్టీ నుంచి గాజు గ్లాసు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని ఆమె అభ్యర్థించారు.

## వినూత్న తరహాలో ప్రచారం చేసిన ప్రభుత్వ విప్ బీర్ల




**యాదగిరిగుట్ట ఫిబ్రవరి 1. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకొని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ఆదివారం నాడుయాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని 1, ర్4వ వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో వినూత్నంగా హోటళ్లలో దోసెలు వేస్తూ, లాండ్రీ షాపులలో బట్టలు ఇస్త్రీ చేస్తూ, సెలూన్ షాపులలో కటింగ్ చేస్తూ ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన వైఫల్యాలను ఎండగట్టుతూ, బిఅరెస్, బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. అలాగే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు, పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభ్యర్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## తప్పుచేసి, ఆత్మగౌరవం అనడం సిగ్గుచేటు

గులాబీ దళం వైఖరిని తప్పుపట్టిన ఎంపీ చామల...




**ఆలేరు ఫిబ్రవరి 1. (అఖండభూమి న్యూస్):** ప్రత్యర్థి పార్టీల నాయకుల ఫోన్ ట్యాపింగ్ విషయంలో మాజీ ముఖ్యమంత్రికి సిట్ నోటీసులు చారి చేస్తే తెలంగాణ ఆత్మగౌరవం అంటూ గులాబీ దళం నాయకులు గగ్గోలు పెట్టడం ఎంతవరకు సమంజసమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం నాడు ఆయన అఖండ భూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి ఉన్న కేసీఆర్ కు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ కోసం ఇజ్రాయిల్ నుండి కొనుగోలు చేశారా అని ఈ సందర్భంగా ఆయన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను ప్రశ్నించారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ లో సీసీ కెమెరాలు బందు చేసి, పరికరాలు, రికార్డులను ధ్వంసం చేసి, మూసీ నదిలో, వికారాబాద్ అడవులలో పడేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఎవర్ని పెదరకుండా చేద్దామని కుట్రలో భాగమే ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ ఆధారాలు చెరిపివేసి, నేడు తెలంగాణ ఆత్మగౌరవం పేరుతో నిరసనలు చేయడానికి కనీస విజ్ఞత ఉండాలని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ పౌరహక్కులు హరించవేయబడ్డాయని చెప్పారు. ప్రతిపక్ష నాయకులు, అధికారులు, సొంత బిడ్డ, అల్లుడి ఫోన్ ట్యాప్ చేయడానికి లేని ఆత్మగౌరవం, సిట్ నోటీసులు జారీ చేస్తే, ఎందుకు గుర్తుకొస్తుందో చెప్పాలని ఈ సందర్భంగా ఆయన బిఆర్ఎస్ శ్రేణులను నిలదీశారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో అరాచక పాలన సాగిందని సాక్షాత్తు కేసీఆర్ కవిత చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. టిఆర్ఎస్ పేరుతో తెలంగాణ అనే పదాన్ని తీసివేసి బిఆర్ఎస్ పెట్టినప్పుడు తెలంగాణ ఆత్మగౌరవం ఎటు పోయిందో చెప్పాలని ప్రశ్నించారు. ఫిట్ బృందానికి సహకరించండి, తప్పు చేస్తే శిక్ష అనుభవించండి అని ఈ సందర్భంగా ఆయన బిఆర్ఎస్ శ్రేణులకు సూచించారు....

## చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ సీ. ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు



**శేరిలింగంపల్లి ఫిబ్రవరి 1 అఖండ భూమి న్యూస్:** చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ సీ. ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న సిఆర్ పాలి క్లినిక్

హైదరాబాద్, న్యూ హఫీజ్‌పేట్‌లోని మార్తాండ్ నగర్‌లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించింది .

ఈ శిబిరంలో డాక్టర్ రజని (సిఆర్ పాలి క్లినిక్ డైరెక్టర్) ఆధ్వర్యంలో

డాక్టర్ సి అరుణ (గైనకాలజిస్ట్)

డాక్టర్ కెజియా (జనరల్ ఫిజీషియన్)

డాక్టర్ రాహిల్ (ఆర్థో, ఉస్మానియా జనరల్ హాస్పిటల్)

డాక్టర్ అజయ్ (డెంటల్)

డాక్టర్ ప్రశాంతి (డెంటల్)

ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి బృందం

మరియు జెఎస్‌పిఎస్ హోమియోపతి ప్రభుత్వ వైద్య కళాశాల నుండి హోమియోపతి వైద్యుల బృందం, డాక్టర్ సునీత రిటైర్డ్. అదనపు. డైరెక్టర్ 350 మంది రోగులకు ఈ శిబిరంలో తమ సేవలను అందించారు. స్థానిక నివాసి శ్రీ అల్లావుద్దీన్ పటేల్ ఈ శిబిరాన్ని నిర్వహించడంలో సహాయం అందించారు. శిబిరంలోని రోగులకు ఉచిత అల్లోపతి మందులను కూడా అందించారు.సిఆర్ పాలి క్లినిక్ తరపున డాక్టర్ రజని, ఆయన చేసిన కృషికి అందించిన సేవలకు గాను అల్లావుద్దీన్ పటేల్ కు వాలంటీర్లందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ శిబిరాన్ని సిఆర్ పాలి క్లినిక్ సీఓఓ కె విజయలక్ష్మి పర్యవేక్షించారు. డాక్టర్ రజని ఈ సందర్భంగా సిఆర్ పాలి క్లినిక్‌కు చెందిన వైద్యులు సిబ్బంది సేవలకు ధన్యవాదాలు తెలిపారు.

## వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి 28 వరకు పోలీస్ యాక్ట్" అమలు -- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్




**వికారాబాద్. ఫిబ్రవరి 01. (అఖండ భూమి న్యూస్) :** వికారాబాద్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని, ఈ నెల (ఫిబ్రవరి) 1వ తేదీ నుండి 28వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ ప్రకటించారు. ప్రజా జీవనానికి ఎటువంటి ఆటంకం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ చట్టం అమల్లో ఉన్న సమయంలో జిల్లా పరిధిలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి ధర్నాలు, రాస్తారోకోలు, బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు లేదా ప్రజలు గుంపులుగా చేరే కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. ఎస్పీ మాట్లాడుతూ, పండుగలు లేదా రాజకీయ సభల పేరుతో నిర్వహించే ఏ కార్యక్రమమైనా సరే, నిర్వాహకులు కనీసం వారం రోజుల ముందుగా సంబంధిత పోలీసు అధికారులకు దరఖాస్తు చేసుకుని లిఖితపూర్వక అనుమతి పొందాలని సూచించారు. అనుమతి పొందిన వారు కూడా నిర్దేశించిన నిబంధనలను అతిక్రమించకూడదని, ధ్వని కాలుష్యం కలిగించేలా లౌడ్ స్పీకర్లను పరిమితికి మించి వాడకూడదని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించేలా ప్రవర్తించినా, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగేలా రహదారులను దిగ్బంధించినా వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విట్టర్) వంటి వాటిలో తప్పుడు ప్రచారాలు చేసే వారిపై పోలీసు నిఘా ఉంటుందని, వారి పైన చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు. కుల, మతాల మధ్య చిచ్చు పెట్టే విధంగా పోస్టులు పెట్టినా లేదా రెచ్చగొట్టే వ్యాఖ్యలను షేర్ చేసినా ఐటీ యాక్ట్ మరియు 30 పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందిఅని, జిల్లా ప్రజలందరూ పోలీసు యంత్రాంగానికి సహకరించాలని, చట్టాన్ని గౌరవించి శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా గారు తెలియజేయడం జరిగింది.

## కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్లను రద్దు చేయాలి




- సిఐటియు జిల్లా కార్యదర్శి జే రమేష్
- మోడీ విధానాలకు వ్యతిరేకంగా 12న కార్మిక కర్షక సమ్మె...
- సిఐటియు జిల్లా నాయకులు ఎంబి నర్సారెడ్డి
- సమ్మె విజయవంతానికై సిఐటియు ఆధ్వర్యంలో విస్తృ స్థాయి జనరల్ బాడీ సమావేశాలు



- మోడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక సమ్మె

**భద్రాచలం,ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు పోరాటాలు ఆగవని ఈ నెల 12 తారీకున జరిగే సార్వత్రిక సమ్మెతో మోడీ దిగిరాక తప్పదని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ అన్నారు.12 తారీఖున జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతని కాంక్షిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో రంగాల విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశాలలో భాగంగా పెయింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం షేక్ జాకీర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఏజే రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కార్మికులు తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న హక్కులను చట్టాలను మోది రద్దుచేసి పనిగంటలను పెంచే కుట్రలను చేస్తున్నారని అన్నారు.కార్మికుల హక్కుల కోసం మాట్లాడే యూనియన్లను తగ్గించేందుకే కొత్త నిబంధనలను తీసుకువస్తున్నారని ఆరోపించారు.మోడీ ఒలంపిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వత్తాసు పలుకుతున్నాయని తేజ రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ఈ నెల 12వ తారీకున దేశవ్యాప్త సమ్మెకు కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని అన్నారు.కార్మిక చట్టాలను పునర్దించుటతోపాటు కనీస వేతనం 25వేల రూపాయలు ఇవ్వాలని ప్రమాద బీమా వర్తింపచేయాలని కనీస పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో తలపెట్టిన సమ్మెను ప్రతి కార్మికుడు పాల్గొని విజయవంతం చేసి మోడీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

కార్మికుల హక్కులను కాలరాసేందుకు చట్టాలను రద్దుచేసి కోడులను తీసుకొచ్చిన మోడీ ఉపాధి హామీ కార్మికుల పొట్ట కొట్టేందుకు వి బి జి రామ్ జి బిల్లును తీసుకువచ్చారని సిఐటియు సీనియర్ నాయకులు ఎం బి నర్సారెడ్డి ఆరోపించారు. స్థానిక చంద్ర భవనంలో జరిగిన మార్బుల్ అసోసియేషన్ సమావేశంలో నర్సారెడ్డి మాట్లాడుతూ సిపిఎం భాగస్వామిగా ఉన్న యూపీఏ వన్ ప్రభుత్వంలో వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని మోది నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.ఏకకాలంలో కార్మికులను రైతులను వ్యవసాయ కార్మికులను ఇబ్బందులు గురి చేసే మోదీ సర్కార్ కి బుద్ధి చెప్పాలంటే కార్మిక కర్షక ఐక్యతతో ఈ నెల 12 తారీఖున జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.భద్రాచలం పట్టణ వ్యాప్తంగా అన్ని కార్మిక వాడలలో సమ్మె విజయవంతనికి సమావేశాలు సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 12వ తేదీన ఏ ఒక్క కార్మికుడు కూడా పనులలో ఉంటానికి వీలులేదని ప్రతి ఒక్కరు సమ్మెబాట పట్టి కార్మిక ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్,లంక శ్రీనివాస్ ఎల్ సురేష్,పి ప్రసాద్,చంటి,వేణు దిలీప్,యూసఫ్,రవి,శ్రీను,ప్రకాష్, ప్రదీప్,నారాయణ,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## చర్మకార కులంలో పుట్టిన వజ్రం గురు సంత్ రవిదాస్ జయంతి వేడుకలు

- చర్మకారుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తా
- చర్మకారుల సంఘం జిల్లా అధ్యక్షులు చదలవాడ సూరి



**కొత్తగూడెం,ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** సమాజ శ్రేయస్సు కోసం పరితపించిన గొప్ప మేధావి సంత్ గురు రవిదాస్ మహరాజ్ అని చర్మకారుల సంఘం జిల్లా అధ్యక్షులు చదలవడా సూరి అన్నారు.ఆయన మార్గం అందరికీ అనుసరణీయమని పేర్కొన్నారు. సంత్ రవిదాస్ 650వ జయంతి వేడుకలు ఆదివారం స్థానిక రైల్వే స్టేషన్ పరిధిలోని చర్మకారుల సంఘం కార్యాలయంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చదలవాడ సూరి...సంత్ రవిదాస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...చర్మకార కులంలో పుట్టిన వజ్రంగా సంత్ రవిదాస్‌ను అభివర్ణించారు. మానవతా సుగంధాన్ని విరజిమ్మే కవితోద్యమం ఆయన సొంతమని పేర్కొన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరూ స్నేహభావంతో మెలగాలని,మనుషులంతా ఒక్కటేనన్న సమానత్వ సందేశాన్ని 14వ శతాబ్దంలోనే ఇచ్చిన సంత్ రవిదాస్ గొప్ప మహానుభావుడని కొనియాడారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సైతం సంత్ రవిదాస్‌ను అనుసరించినట్టు చరిత్ర చెప్తున్నదన్నారు.సంత్ రవిదాస్ సేవా మార్గాన్ని రాష్ట్రంలో విస్తృత పరుస్తామని చెప్పారు.చర్మకారుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో చర్మకారులకు సంఘం గౌరవ సభ్యులు దాసరి సంజీవ్,పెద్దపూడి రాము,భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి పెట్టల సతీష్, జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దపూడి నాగేంద్రబాబు, చర్మకారుల సభ్యులు బాబు, ప్రసాద్, శ్రీను, రాజేష్, ప్రభు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బిసివై పీఏసీ సభ్యుడిగా గుర్రపు పెద్దకొల్ల జైకుమార్ ముదిరాజ్...







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్): కామారెడ్డి:** భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) తెలంగాణ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ (పీఏసీ) సభ్యుడిగా కామారెడ్డి జిల్లాకు చెందిన గుర్రపు పెద్దకొల్ల జై కుమార్ ముదిరాజ్ ను నియమించారు. పార్టీ సిద్ధాంతాల పట్ల ఆయనకున్న క్రమశిక్షణ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిస్తున్న చొరవను గుర్తించిన బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఈ బాధ్యతను అప్పగించినట్లు తెలిపారు.. ఈ నియామకం పట్ల జై కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. పీఏసీ సభ్యుడిగా తనకు అవకాశం కల్పించిన పార్టీ జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడానికి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని ఆయన తెలిపారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి, ప్రజల గొంతుకగా నిలుస్తానని ఆయన ఉద్ఘాటించారు.

## దోమకొండ భక్తిశ్రద్ధలతో ఊర పండగ ఉత్సవాలు..!

అంగరంగ వైభవంగా ఐదు రోజుల పండగ..

మూడవ రోజుకు చేరుకున్న దోమకొండ ఊర పండగ..

దోమకొండలో రంగం ఎక్కిరా రంగసాని..

దోమకొండలో కిక్కిరిసిన జనంతో కిటకిటలాడిన బురుజు ప్రాంతం..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ఈ నెల 30న ప్రారంభమైన దోమకొండ ఊర పండగ ఐదు రోజుల పండగ జన జాతర భక్తులతో ఆదివారం కిటకిటలాడాయి. అంగరంగ వైభవంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దోమకొండ కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ఐదు రోజుల ఊరపండగ కు చుట్టుముట్టు ప్రాంతాల వారు తండోపతండాలుగా హాజరై అమ్మవార్లకు మొక్కులు చెల్లిస్తున్నారు. గ్రామంలోని చరిత్ర కలిగిన దోమకొండ బుర్జుకోట తో పాటు ఊరడమ్మ, ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ, అగ్రహారం పోచమ్మ, , పెద్దమ్మ, దుర్గమ్మ , కట్ట మైసమ్మ ల ఆలయాల వద్ద భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. ఆలయాల వద్ద , బురుజు ప్రాంతంలో ఐదు రోజులు నిర్వహించే ఊర పండగకు ప్రత్యేక ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించారు. స్థానిక బుర్జు కోట వద్ద రంగసానితో రంగమెక్కించి భవిష్యవాణి వినిపించారు. గ్రామ పొలిమేరలో సరుగుచాల్లారు. అనంతరం గ్రామదేవతలకు పూజలు నిర్వహించి గ్రామ పొలిమేరల వన భోజనాలకు తరలి వెళ్లారు. డప్పు వాయిద్యాలతో పాటు పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల నాటి నృత్యములతో అంగరంగ వైభవంగా కనులవిందుగా కార్యక్రమాలు చేపట్టారు. మొత్తానికి దోమకొండలో జాతర తలపిస్తుంది. ఫిబ్రవరి , 2న ఊరడమ్మకు చేయడం, 3న కట్ట మైసమ్మ కు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐరన్ నరసయ్య, దోమకొండ పంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు



**ఆలేరు ఫిబ్రవరి 1. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై ఫోన్ టాంపరింగ్ పేరుతో కొనసాగుతున్న సిట్ విచారణను తప్పుపడుతూ ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని కొలనుపాక, సాయిగూడెం, యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని మల్లాపూర్ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద పెట్టున నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వ వైఖరి మారాలని కోరుతూ వినతి పత్రాన్ని ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేసిన కేసీఆర్ పై పచ్చ సాధింపుచేయులకు దిగడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. కెసిఆర్ పై కక్ష సాధింపు చర్యలను విడనాడకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తు న ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, ఆలేరు మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పర శంకరయ్య, యాదగిరిగుట్ట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, ఆలేరు మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, ఆలేరు మాజీ ఎంపీపీ కాసగళ్ల అనసూర్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# శ్రీ కొలను భారతీదేవీ అమ్మవారికి నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి ప్రత్యేక పూజలు...!!

భీష్మ ఏకాదశి సంధర్భముగా శ్రీ చండీ హోమం పూజల్లో..బైరెడ్డి.రాజశేఖరరెడ్డి.మాజీ ఎమ్మెల్యే.నందికొట్కూరు.

**నందికొట్కూరు ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం శివపురం గ్రామ సమీపం,ప్రశాంత వాతావరణంలో,ప్రకృతి రమణీయంగ,నల్లమల అరణ్యంలోని చారు ఘోషినీ నది ఒడ్డున భారతదేశం నామంతో శ్రీ కొలను భారతీదేవీగా, దేశం లోనే రెండవ చదువుల తల్లి శ్రీ సరస్వతీ దేవీగా నిత్య పూజలు అందుకుంటున్న అమ్మవారు ఇక్కడ ఉండడం మన ప్రాంతం అదృష్టమని బైరెడ్డి అన్నారు.మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఆదివారం నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.శ్రీ కొలనుభారతీ క్షేత్రంలో ప్రతి సంవత్సరము శ్రీ కొలనుభారతి అమ్మవారి దివ్య అనుగ్రహముతో పూజ్యశ్రీ సద్గురువు శ్రీ సరస్వతి నారాయణరస్వామి ఆశీస్సులతో 67వ భీష్మ ఏకాదశి కార్యక్రమం పూజ్య శ్రీ శ్రీశ్రీశ్రీ శివయోగేంద్ర సరస్వతి వారి అమృత హస్తములతో వేదపండితులు మాడుగుల నాగేంద్రశర్మ అర్చన బృందం విశేష పూజలు ఆదివారము చతుర్దశి (పౌర్ణమి) రోజు శ్రీ



కొలనుభారతి క్షేత్రం నందు శ్రీ భీష్మ ఏకాదశి సంధర్భముగా

ఉదయం 05-00 గం.లకు అమ్మవారికి మంగళ వాయిద్యములచే మేలుకొలుపు 05-30 ని.లకు పంచామృత అభిషేకము, అలంకరణ మహానివేధన కార్యక్రమము నిర్వహించారు. 07-30గం.లకు శ్రీ లక్ష్మి గణపతి హోమము,శ్రీ చండీ హోమము (సామూహిక నవచండీ హోమము 54 జంటలచే) శ్రీ మహాసరస్వతి హోమము,అనంతరము తీర్ధ ప్రసాద వితరణ చేశారు.నంద్యాల జిల్లా లోని వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు,ఆర్.యస్.యస్.విశ్వహిందూ పరిషత్, భజరంగ్దల్, సమరతీసేవ ఫౌండేషన్,వాసవీ సంఘాలు,వాసవీ మహిళా సంఘాలు,భజన సంఘాలు పాల్గొన్న 67 వ భీష్మ ఏకాదశి పూజాల్లో భాగంగా నిర్వహించిన మాఘ శుద్ధ పౌర్ణమి శుభ సందర్భంగా శ్రీ చండీ హోమం లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి టీ.డీ.పీ నాయకులు శ్రీనాథ్ రెడ్డి,మాజీ ఎం.పీ.పీ వెంకటేశ్వర్లు, శివారెడ్డి,మూగి. తిమ్మారెడ్డి,రామచంద్రారెడ్డి,శివపురం మాజీ సర్పంచ్ శ్రీనివాసులు,మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు, మల్లెల పుల్లారెడ్డి, చిన్న గుమ్మాడాపురం రాజు,నందికుంట మధుసూదన్ రెడ్డి తదితరులు బైరెడ్డి. రాజశేఖర్ రెడ్డి వెంట పూజల్లో పాల్గొన్నారు.

# కాటసాని. రాంభూపాల్ రెడ్డి మరియు బైరెడ్డి.సిద్ధార్థ రెడ్డి..రైతులకు పిలుపు.. రండి...! కదలిరండి..!




రాయలసీమ నీటి హక్కుల కోసం ఫిబ్రవరి 05 పోతులపాడులో బహిరంగ సభ....

**నందికొట్కూరు ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వై.ఎస్.ఆర్సి.పి నేతలు రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు చేశారు.ఈ సమావేశంలో వై.సీ.పీ జిల్లా అధ్యక్షుడు కాటసాని.రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ,రాయలసీమ ప్రాంతానికి నీటి హక్కులు సాధించాల్సిన అత్యవసర పరిస్థితి ఏర్పడిందన్నారు.రాయలసీమ రైతుల భవిష్యత్తు,సాగు భూముల రక్షణ కోసం ఫిబ్రవరి 05 వ తేదీన తరిగోపుల అంచె వద్ద నిర్వహించే భారీ బహిరంగ సభకు రైతులు,ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మాజీ మంత్రి అంబటి.రాంబాబు అరెస్టు అక్రమమని, రాజకీయ కక్షసాధింపులో భాగంగానే ఈ చర్యలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.ప్రజల సమస్యలపై ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. అనంతరం వై.ఎస్.ఆర్సి.పి రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షుడు బైరెడ్డి.సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో అభివృద్ధి కంటే ప్రతీకార రాజకీయాలే ఎక్కువగా కనిపిస్తున్నాయని విమర్శించారు. వై.సీ.పీ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేయడం దుర్మార్గ పాలనకు నిదర్శనమని అన్నారు.ప్రజల సమస్యలపై పోరాడే నాయకులను లక్ష్యంగా చేసుకోవడం సరికాదని తెలిపారు. తిరుమల తిరుపతి లడ్డు అంశాన్ని కూడా రాజకీయాలకు వాడుకోవడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు.మతపరమైన అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం సరికాదని,ప్రజల విశ్వాసాలను గౌరవించాలన్నారు..రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో కూడా ప్రభుత్వం సరైన స్పష్టత ఇవ్వడం లేదని,పర్యావరణ అనుమతుల పేరుతో ప్రాజెక్టులను అడ్డుకోవడం ప్రాంత అభివృద్ధికి నష్టం కలిగిస్తుందని అన్నారు.నిజంగా ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశం ఉంటే ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.ఫిబ్రవరి 05 న తరిగోపుల అంచె వద్ద జరిగే రైతు సభ కోసం 6 ఎకరాల్లో భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయని, రాయలసీమ రైతుల సమస్యలను దేశవ్యాప్తంగా వినిపించే వేదికగా ఈ సభ నిలుస్తుందని తెలిపారు. రైతులు,ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# జగన్ వెంటనే మీ పార్టీ నుంచి అంబటిని సస్పెండ్ చేయ్ మాజీ ఎమ్మెల్యే,బైరెడ్డి.రాజశేఖర్ రెడ్డి

అంబటి టీ.డీ.పీ కార్యకర్తలు నీ నాలుక కోస్తారు.జాగ్రత్త సుమా...

నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి.

**నందికొట్కూరు ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** అధికారం, ఆదాయం పోయిందనీ వై.సీ.పీ నాయకులకు ఆక్రోషం పెరిగి ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబునాయుడుపై సభ్య సమాజం ఛిగ్గుపడేలా బూతులు తిట్టిన వై.సీ.పీ నాయకులు,మాజీ మంత్రి,సీనియర్ న్యాయవాది అంబటి.రాంబాబును జగన్ వెంటనే వై.సీ.పీనుంచి సస్పెండ్ చేయాలనీ టీ.డీ.పీ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి. రాజశేఖరరెడ్డి కోరారు.ఆదివారం నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం శ్రీకొలను భారతీదేవీ అమ్మవారిని దర్శనం చేసుకొని నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్బంగా బైరెడ్డి.రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ సీ.ఎం. చంద్రబాబుపై తీవ్ర పదజాలంతో దూషించిన అంబటి వెంటనే క్షమాపణ చెప్పాలనీ లేకుంటే టీ.డీ.పీ కార్యకర్తలు నీ



నాలుక కోస్తారు జాగ్రత్త అంటూ బైరెడ్డి, అంబటీ.రాంబాబును హెచ్చరించారు.కల్లుతాగిన కోతిలా ఎలా పడితే ఆలా మాట్లాడుతావా అంబటి, నాటుసారా తాగావా,గంజాయి మత్తులో ఉన్నావా,డ్రగ్స్ తీసుకొని మాట్లాడావా అంబటి,

చదువుకున్నావ్,బాధ్యత గల పదవులు అనుభవించావ్,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబును భూతులతో తిట్టడం కనీసం ఛిగ్గు ఉండాలి.కదా,ఇలాంటి వాళ్లు నీ వై.సీ.పీలో ఉంటే నీకు చెడ్డపేరు,నీ పార్టీ మునుగుతుంది జగన్ వెంటనే అంబటిని మీ పార్టీ నుంచి సస్పెండ్ చేసి నీ నిజాయితీ నిరూపించుకో జగన్ అని బైరెడ్డి సలహా ఇచ్చారు.నీ అదృష్టం బాగుండి ఒక సారి ముఖ్యమంత్రి అయ్యావు,నీ అనేక తప్పుల వల్ల పడిపోయావ్, నీ చుట్టూ అంబటి లాంటి వారు ఉంటే నీ వై.సీ.పీ.యే మునిగిపోతుందని వై.సీ.పీ అధినేత జగన్ ను టీ.డీ.పీ నేత బైరెడ్డి.రాజశేఖర్ రెడ్డి ఘాటుగా హెచ్చరించారు.అంబటి తో పాటు జగన్ కూడా సీ.ఎం చంద్రబాబుకు భేషరత్ గా క్షమాపణ చెప్పాలని లేకుంటే టీడీపీ నాయకులు, కార్యకర్తలు తగిన రీతిలో బుద్ధి చెబుతారని బైరెడ్డి. రాజశేఖరరెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# వంపురి గంగులయ్యపై విమర్శలు తగవు.



**జి .మాడుగుల, ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** జనసేన పార్టీ నాయకుడు, నియోజకవర్గం ఇంచార్జి వంపురి గంగులయ్యను విమర్శించే హక్కు ఎవరికీ లేదని పీఏసీఎస్ చైర్మన్ త్రిమూర్తులు, జనసేన మండల అధ్యక్షుడు మసాడి భీమన్న స్పష్టం చేశారు. కావాలనే కొందరు వ్యక్తులు ఆయన ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో వంపురి గంగులయ్య పార్టీకి అండగా నిలబడి, కార్యకర్తలను సమీకరించి జనసేనను బలోపేతం చేశారని గుర్తు చేశారు. అలాంటి నాయకుడిపై అవాస్తవ ఆరోపణలు చేయడం సరికాదని, వ్యక్తిగత స్వార్థాల కోసం పార్టీ ప్రతిష్ఠను దిగజార్చే ప్రయత్నాలను సహించేది లేదని హెచ్చరించారు. ఇకపై వంపురి గంగులయ్యను విమర్శిస్తే ఊరుకునేది లేదని స్పష్టంగా తెలిపారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం పెంచేందుకు గంగులయ్య నిరంతరం కృషి చేస్తున్నారని, ఆయన సేవలను కార్యకర్తలు, ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. పార్టీ అభివృద్ధిని జీర్ణించుకోలేక కొందరు ఇలాంటి విమర్శలకు పాల్పడుతున్నారని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో మండల నాయకులు ఉల్లి తిరుపతి, పూజారి అర్జున్, కుడుముల వెంకటరమణ, కోరాబ్, చరణ్, సొలభం భీమ నాయుడు, వీర మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు. పార్టీ నాయకత్వంపై ఎలాంటి దుష్ప్రచారాలు చేసినా ఐక్యంగా ఎదుర్కొంటామని వారు స్పష్టం చేశారు.

# కుక్కునూరు మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమ



**కుక్కునూరు ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** ఏలూరు జిల్లా కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమం మండల అధ్యక్షులు మొలిశెట్టి నాగేశ్వరరావు ( నాగు) ప్రధాన పాత్ర పాత్ర పోషించారు. ఒకరోజు ముందుగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆయన సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా కుక్కునూరు మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ పిచ్చుక రాజు కుకునూరు టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు హరిబాబు సువర్ణ సూర్యం పాదం రాము తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా పేదలకు వృద్ధులకు వికలాంగులకు నెల వారి ఆర్థిక సాయం అందజేయడం పట్ల లబ్ధిదారులు చాలా సంతోషం ఆనందం వ్యక్తం చేశారు టిడిపి నేతలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అందువలన కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల పట్ల ప్రజలు చాలా సంతోషంగా ఆనందంగా ఉన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన




**(రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** బాల్య వివాహాలను అరికట్టడం సమాజంలోని మన అందరి బాధ్యత అని చెరుకుపల్లి శివాలయం ప్రధాన అర్చకులు రావూరి రఘునాధ శర్మ అన్నారు. శనివారం చెరుకుపల్లి గ్రామంలోని ఏడు అంగనవాడి కేంద్రాల ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శివాలయం ప్రధాన అర్చకులు రఘునాధ శర్మ మాట్లాడుతూ బాల్య వివాహాల కారణంగా చిన్నతనంలోని ఆరోగ్యకరమైన సమస్యలతో పాటు మానసిక ఒత్తిడిలు కు గురవుతారని అన్నారు. తద్వారా పుట్టబోయే పిల్లలకు కూడా పలు రకాలే ఆరోగ్య, సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. చిన్నతనంలో వివాహం ద్వారా కుటుంబ పరిస్థితులపై తగిన అవగాహన లేకపోవడం, ఒత్తిడి పరిస్థితులను తట్టుకోలేక తరచు మనస్పర్ధలు చోటుచేసుకుని భార్యాభర్తలు విడిపోవడానికి మరియు కుటుంబం విచ్ఛిన్నం అవటానికి దారి తీస్తుందని స్థానిక చర్చి పాస్టర్ ముప్పాల నిరీక్షణ రావు అన్నారు. ఆయన స్థానికులకు వివరించారు. అంతేకాకుండా బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అటువంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే వాటిని ఖండించడమే కాకుండా స్థానికులు తక్షణమే అంగనవాడి ,పోలీస్, సంబంధిత శాఖలకు తెలియపరచడం ద్వారా వాటిని త్వరితగతిన నిర్మూలించవచ్చునని అంగన్వాడి కార్యకర్తలు స్థానికులకు సూచించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి సాంబశివరావు, మల్లేశ్వరి, సిహెచ్ వెంకటేశ్వరమ్మ ,బి శైలజ, జి లక్ష్మీ తిరుపతమ్మ, జి నాగమణి, పి నిర్మలాదేవి, జి లెనినా , ఆశా కార్యకర్తలు ,స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# "నోరు అదుపులో పెట్టుకో అంబటి. రాంబాబు".. ఖబర్దార్...గిత్త. జయసూర్య. ఎమ్మెల్యే, నందికొట్కూరు.




**నందికొట్కూరు ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా. చంద్రబాబు నాయుడుపై అంబంటి రాంబాబు చేసిన అనుచిత,అసభ్య వ్యాఖ్యలను నందికొట్కూరు ఎమ్మెల్యే.గిత్త. జయసూర్య తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన అనుభవం ఉండి, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్న బాధ్యతాయుత స్థానంలో ఉండి ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం అత్యంత విచారకరమని అన్నారు. అంబంటి. రాంబాబు వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సభ్య సమాజంలో కనీస ఇంగిత జ్ఞానం లేకుండా వ్యవహరిస్తున్నఇలాంటి ప్రజా ప్రతి నిధులకు ప్రజలు నోటితో కాకుండా చెప్పులతో సమాధానం చెబుతారని హెచ్చరించారు.మీకు ప్రజల 11 సీట్లకు పరిమితం చేసినా కూడా మీకు బుద్ధి రాలేదన్నారు.ఈ కార్యక్రమంలో, టిడిపి మండల కోఆర్డినేటర్లు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ దేవతల జాతరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎందుకు దూరం



**ఆలేరు ఫిబ్రవరి 1. (అఖండభూమి న్యూస్):** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన, ఆదివాసీల దేవతల జాతర జనవరి 28 నుండి 31 వరకు నాలుగు రోజులపాటు ఎంతో అంగరంగ వైభవంగా జరిగిన విషయం మనందరికీ తెలిసిందే. టిఆర్ఎస్ పార్టీ అగ్ర నేతలు హరీష్ రావు, కేటీఆర్ లు ఎందుకు దూరంగా ఉన్నారో అని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ అని చెప్పుకునే బిఆర్ఎస్ పార్టీ దేశంలోనే మహా కుంభమేళ తర్వాత రెండో అతిపెద్ద ఆదివాసి, గిరిజనుల జాతర మేడారం ప్రసిద్ధి పొందింది. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను రాష్ట్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన ఇంత పెద్ద జాతరను చిన్నచూపు చూసిన బిఆర్ఎస్ నాయకుల మదిలోకి ఏముందో అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఆదివాసి, గిరిజనుల ఓట్లు కావాలి కానీ, వారికి సాంప్రదాయాలకు గౌరవం ఇవ్వరా అని పలువురు రప్పిస్తున్నారు....

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**అడ్డగూడూరు పిబ్రవరి 1.(అఖండభూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కక్ష సాధింపు చర్యలకు నిరసనగా ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూర్ మండల కేంద్రంలో ఆదివారం నాడు సిట్ కు వ్యతిరేకంగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు నాగులపల్లి దేవగిరి, సర్పంచ్ పూజారి వనజా సైదులు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు కేసీఆర్ పై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వరిగది లోకేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు పూలపల్లి జనార్దన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి, మండల యువజన నాయకులు పరమేష్ గూడెపు, బాలేముల బాబు మహాజన్, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పయ్యావుల రమేష్,, గూడెపు మహేష్, పయ్యావుల మత్స్యగిరి, బాలేముల బాబు రావు, పూలపెల్లి యాదిరెడ్డి, బండి సారయ్య, ముత్తారపు వీరస్వామి, ఏలిజాల సామెల్, తదితరులు పాల్గొన్నారు....

# మీ ఇంటి బిడ్డను ఆశీర్వదించండి...

8వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అనిత...



**ఆలేరు ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** చిన్నతనం నుండి మీ మధ్యలో పెరిగి, మీలో కలిసిపోయిన తనకు కౌన్సిలర్ గా అవకాశం కల్పించాలని కోరుతూ శనివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాము అనిత ప్రజలను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కాలనీలోనే పుట్టిన నేను, చిన్నతనం నుండి మీ మధ్యలో పెరిగి, ప్రజల కష్టసుఖాలలో భాగస్వామ్యం అవుతున్నానని అన్నారు. తన సేవలను గుర్తించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య కౌన్సిలర్ గా పోటీ చేసే అవకాశం కల్పించాలని తెలిపారు. కాలనీ పట్ల స్పష్టమైన అవగాహన ఉన్న నాకు ఓట్లు వేసి గెలిపిస్తే, వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. తనపై పోటీ చేస్తున్న వారు ఆర్థికంగా బలంగా ఉన్నప్పటికీ మీ మధ్యలో పుట్టి పెరిగిన నేను మీపై నమ్మకంతో బరిలోకి దిగానని చెప్పారు. రాజకీయాలలో డబ్బుకు ప్రాధాన్యత ఇస్తున్న వారు ఎన్నికల అనంతరం వార్డును పట్టించుకోరని అన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే సహకారంతో వార్డులో సేవా కార్యక్రమాలను నిర్వహించానని గుర్తు చేశారు. వార్డు సమగ్ర అభివృద్ధి కోసం తనకు అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆమె ఓటర్లను అభ్యర్థించారు....

# వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా...

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతలఫణి హామీ...



**ఆలేరు ఫిబ్రవరి 1. (అఖండభూమి న్యూస్):** ప్రజల మద్దతుతో వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఒకటో వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డులో ఆమె పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి, ఓటర్లను కలిసి, ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీలు అన్ని రంగాలలో వెనుకబాటుకు గురయ్యాయని ఆరోపించారు. వార్డు లోని ప్రధాన సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలకు అధికంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న విస్లావత్ బన్నీ

మానవ జీవితానికి సార్ధకత సేవా మార్గమే...

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో రుక్మవ్వ (48) కు ఆపరేషన్ నిమిత్తమే ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన విస్లావత్ బన్నీ మానవతా దృక్పథంతో స్పందించి వెంటనే రక్తదానం చేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిరోజు వివిధ వైద్యశాలల్లో చికిత్స పొందుతున్న వారికి కావాల్సిన రక్తాన్ని అందజేయడం కోసం నిరంతరాయంగా పనిచేస్తున్నామని,ప్రతిరోజు 10 నుండి 20 యూనిట్ల రక్తాన్ని అందజేస్తున్నామని,సకాలంలో రక్తం అందకపోతే ప్రాణాలు పోయే పరిస్థితులు ఉంటాయని అన్నారు. మానవ జీవితానికి సార్ధకత సేవా సేవా మార్గమే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు ఎరిగి ఆపదలో ఉన్న వారికి సహకరించాలని అన్నారు. రక్తదాత విస్లావత్ బన్నీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# వామ్మో కొత్త రకం స్కామ్ క్లిక్ చేస్తే మీ అకౌంట్ కాళీ జాగ్రత్తగా ఉండాలి బి కేర్ ఫుల్ రూ.5 నోటు ఉంటే రూ.10 లక్షలు అంటూ..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి;ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** అరుదైన రూ.5 నోటు ఉంటే రూ. 10 లక్షలు ఇస్తామంటూ వచ్చే ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ప్రాసెసింగ్ ఫీజు పేరుతో కేటుగాళ్లు డబ్బులు వసూలు చేసి పరారవుతున్నారు. అలాగే, గుర్తుతెలియని వ్యక్తులు పంపే ఫైళ్లను డౌన్లోడ్ చేయవద్దని సూచిస్తున్నారు. ఇలాంటి ఆశావహ ప్రకటనలను నమ్మి వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అనుమానం వస్తే వెంటనే 1930 నంబర్కు ఫిర్యాదు చేయాలని కోరుతున్నారు..

# చిడివలస నుండి కివర్ల వరకు నాణ్యత లేని బిటి రోడ్డు నిర్మాణం

కాంట్రాక్టు ఆడింది అట పడింది పాట.

చోద్యం చూస్తున్న సంబంధిత ఇంజినీరింగ్ శాఖా..



**అల్లూరి జిల్లా అనంతగిరి ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో లొంగపర్తి పంచాయతీ చిడివలస నుంచి కివర్ల పంచాయతీ మీదుగా నుండి బొంగిజ వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుంది, కానీ ప్రస్తుతం కల్వర్టు పనులు వేస్తున్నారు అయితే కల్వర్టు వేసే ముందు కిందన సిమెంట్ తో కాంక్రిట్ వేయాలి కానీ మట్టి మీదే కల్వర్టు గొట్టం వేస్తున్నారు, దీనికి కారణం మారుమూల పంచాయతీ కావడంతో గిరిజన ప్రజలకు ఎస్టిమేషన్ లెక్కలు తెలియదు అని ఇష్ట రాజ్యాంగ గుతేదారుడు బిటి రోడ్డు, కల్వర్టు నిర్మాణం చేస్తున్నారు,దీనికి తోడు ట్రైబల్ వెల్ఫర్ డి ఈ. జె ఈ.పర్యవేక్షణ లేకపోవడమే అని జై భారత్ నేషనల్ పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు బి. చంటిబాబు, జిల్లా ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేస్తూ పని ప్రదేశంలో పర్యవేక్షణ చేసి నాణ్యమైన రోడ్డు నిర్మాణం చేసే విదంగా కాంట్రాక్టు పై చర్యలు తీయనుకోవాలని గ్రామస్తులు తో పాటు బి. చంటిబాబు డిమాండ్ చేస్తున్నారు

# CMRF 56,25,929 లక్షల రుపాయలు చెక్కులు పంపిణీ

టిడిపి ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు 56,25,929 లక్షల రూపాయలు అందించిన యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు యర్రగొండపాలెం పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం సహాయ నిధి ద్వారా 56,25,929 లక్షల రూపాయలను యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు 55 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# బిసివై స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యునిగా పులిమి ఆత్మారాములుకు బాధ్యతలు.

బీసీవై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్రా యాదవ్ కు ధన్యవాదాలు తెలిపిన పులిమి ఆత్మ రాములు.



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) నూతనంగా ప్రకటించిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో ప్రకాశం జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు పులిమి ఆత్మారాములుకు కీలక బాధ్యతలు అప్పగించారు. పార్టీ సిద్ధాంతాల పట్ల ఆయనకున్న నిబద్ధత,క్షేత్రస్థాయిలో ప్రజలతో ఆయనకున్న దశాబ్దాల అనుబంధాన్ని గుర్తించిన బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ఆయన సేవలను పార్టీకి మరింతగా ఉపయోగించుకునే దిశగా ఈ నియామకం చేపట్టారని తెలిపారు. ఈ నియామకంపై ఆత్మారాములు హర్షం వ్యక్తం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసివై పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో నాకు స్థానం కల్పించిన అధినేత రామచంద్రయాదవ్ కు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ, ఆయన నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని,వెలిగొండ ప్రాజెక్టు వంటి ప్రకాశం జిల్లా జీవనాడి సమస్యలపై రైతులు,కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రభుత్వాలను ప్రశ్నిస్తానని, పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్టం చేసి,అధినేత ఆశయ సాధనకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈసందర్భంగా కాటం రాజు,నాసరయ్య అభినందనలు తెలియజేసారు.

# సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం అన్నసంతర్పణ



**గోకవరం ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** సూర్య పీఠం ట్రస్టు ఆధ్వర్యంలో సూర్య పీఠం ప్రాంగణములో ఆదివారం అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు పౌండర్ ట్రష్టి తోట సాయిబాబు ట్రస్టు సభ్యులు దోసపాటి సుబ్బారావు మాట్లాడుతూ నిర్మాణ దశలో ఉన్న సూర్య పీఠాన్ని ప్రజలకు మరింత చేరువ చేసి తత్ ఫలితంగా ప్రజలను సూర్యోపాసనకు దగ్గర చేయాలి అనే సంకల్పంతో ఆదివారం అన్నసంతర్పణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందనిఈ ఆదివారం మొదలుకొని ప్రతి ఆదివారం సూర్య పీఠం ప్రాంగణంలో అన్నసంతర్పణ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొరిపిల్లి అప్పలస్వామి,పిల్లంగోరు పాపారావు,నంగినీడి రాంబాబు, సుంకర త్రిమూర్తులు,దేవిశెట్టి చక్రరావు,దేవిశెట్టి రత్నాజీ,సిద్ధా వాసు,కామిశెట్టి నాగేశ్వరరావు, కోమటి ప్రభావతి,గంటా రఘుపతి, గండి వాణి,కొప్పిశెట్టి సుజాత, ఆదం అరుణ,గోకరకొండ సుభద్రాదేవి,తోట చక్రవేణి, చవ్వాకుల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ఇన్చార్జిగా ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న గోకవరం మండల జన సేన నాయకులు



**గోకవరం ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా ఈరోజు ప్రమాణస్వీకారం జ్యోతుల నవీన్ కుమార్ చేశారు. కాకినాడ జిల్లా మొత్తం కార్యకర్తలు కూటమి నాయకులు ర్యాలీగా కాకినాడ వెళ్లే జ్యోతుల నవీన్ కి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా గోకవరం మండల జనసేన నాయకులు నవ నాసి విష్ణు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు గోకవరం నుంచి ర్యాలీగా వెళ్లి నవీన్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# అంబటి నీది నోరా పేద దిబ్బనా.

ప్రజలు ఓటుతో తిరస్కరించినా వై.సీ.పీ నాయకులకు బుద్ధి రాలేదు.

అంబటి రాంబాబుపై నంద్యాల జిల్లా లోని అన్ని పోలీసు స్టేషన్ల లో టీ.డీ.పీ నాయకులు కేసులు పెట్టాలి.

నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి.



**నందికొట్కూరు ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** అంబటి నీది నోరా పేద దిబ్బనా, సభ్యసమాజం తల దించుకునేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడుపై వై.సీ.పీ నాయుకులు అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి.శబరి టీ.డీ.పీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాజకీయాల్లో స్థాయిని మరిచి, సంస్కారాన్ని వదిలేసి మాట్లాడటం వై.సీ.పీ నేతలకు అలవాటుగా మారిందని ఆదివారం నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి మండిపడ్డారు. గత ఎన్నికల్లో ప్రజలు తిరస్కరించనా వై.సీ.పీ నాయకుల్లో మార్పు రాలేదని, రాష్ట్రంలో వై.సీ.పీ తన పార్టీ నాయకులతో ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయించి శాంతి భద్రతల సమస్య చూపాలనీ చూస్తోందని ఆమె ఆరోపించారు. వై.సీ.పీ నేత అంబటి సీ.ఎం చంద్రబాబుపై చేసిన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి డిమాండ్ చేశారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్లలో వై.సీ.పీ నేత అంబటి రాంబాబుపై టీ.డీ.పీ నాయకులు, కార్యకర్తలు కేసులు పెట్టాలని నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి పిలుపు నిచ్చారు.

# "సైలెన్స్ హావర్స్" పాటించాలి - ఎస్సై గోకవరం




**ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** రాత్రి 10 నుండి ఉదయ 6 వరకు మైకులు, శబ్ద వ్యవస్థకు నిషిద్ధం 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు పూర్తిగా చదువుపై దృష్టి సారించే అనుకూల వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని గోకవరం ఎస్సై వి.ఎన్.వి. పవన్ కుమార్ తెలిపారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వుల మేరకు, ప్రార్థనా స్థలాలైన దేవాలయాలు, మసీదులు, చర్చిలు తదితర ప్రాంతాల వద్ద అనుమతికి మించిన శబ్దాలతో మైకులు, లౌడ్ స్పీకర్లు, సౌండ్ సిస్టమ్స్ వినియోగించరాదని ఆయన స్పష్టం చేశారు. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు 'సైలెన్స్ హావర్స్'గా పరిగణించబడుతాయని, పరీక్షలు పూర్తయ్యే వరకు ఈ సమయంలో మైకులు లేదా శబ్ద వ్యవస్థలను ఉపయోగించి ప్రార్థనలు గానీ, ఇతర కార్యక్రమాలు గానీ నిర్వహించరాదని హెచ్చరించారు. ఈ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. ఈ విషయమై ఫిర్యాదులు లేదా సమాచారం అందించేందుకు గోకవరం పోలీస్ స్టేషన్ నంబర్లు 0883-2455533, 9440904830 లను సంప్రదించాలని ఎస్సై తెలిపారు.

# యండ్రపల్లి గ్రామంలో ప్రభుత్వ హోమియో వైద్యశాల శంకుస్థాపన చేసినా ఎరిక్షన్ బాబు



**పుల్లల చెరువు ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలం యండ్రపల్లి గ్రామంలో ప్రభుత్వ హోమియో వైద్యశాల నూతన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు , మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి.సుబ్బారావు, యండ్రపల్లి సర్పంచ్ తాళ్లపల్లి సుబ్బారావు వెంకట లక్ష్మి నరసమ్మ , పుల్లల చెరువు మండల అధ్యక్షులు పొట్ల గోవిందు , యర్రగొండపాలెం మండల అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి , బోగోలు సుబ్బారెడ్డి .హోమియో వైద్యులు యాకోబు గ, మెడికల్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి, మండల కూటమి నాయకులు, యండ్రపల్లి గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీలకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి ఎమ్మార్పీఎస్ నాయకులు

టీఎం రమేష్ కు నివాళులు అర్పించిన దళిత నాయకులు.



**తుగ్గలి ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** ఎస్సీ,ఎస్టీలకు ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య,ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి సువర్ణరాజు.ఏపీ ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ లు డిమాండ్ చేశారు. ఆదివారం తుగ్గలి మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో ఏపీ ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎమ్.రమేష్ మాదిగ అంత్యక్రియలలో పాల్గొని ఆయన భౌతికాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల లోపే దళితులు,దళిత మహిళలపై హత్యలు పెరిగిపోయాయని విమర్శించారు. సమాజంలో జరిగే అక్రమాలపై ప్రశ్నించే గొంతుక తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామానికి చెందిన టి.ఎం.రమేష్ ను గుర్తు తెలియని దుండగులు పక్కా ప్లాన్ ప్రకారం కాపుకాచి,ట్రాక్టర్ తో ఢీ కొట్టి,ఇనుప రాడ్లు, బండరాళ్లతో విచక్షణ రహితంగా దాడి చేసి అతి దారుణంగా హత్య చేయడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రమేష్ హత్య వెనకాల పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య,రాజకీయ పెద్దల అండదండలు ఉన్నాయని,రమేష్ ను హత్య చేసిన నిందితులపై సెక్షన్ 120 బి 34,సెక్షన్,149 ల క్రింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. హత్యకు గురైన రమేష్ కుటుంబ సభ్యులకు కోటి రూపాయలు ఎక్స్ గ్రే షియా చెల్లించి,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మారెప్ప,ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల తిరుపాల్,ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు సుభాష్ చంద్ర,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ రామకొండ వెంకటేశ్వర్లు,జిల్లా అధ్యక్షులు బురుజుల పులికొండ,కళ్యాణ్, ఐజయ్య,భాస్కర్,పార రాఘవేంద్ర,మద్దయ్య, ఓబులేసు,మహిళలు శాంతకుమారి,వివిధ దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి కేంద్రం పెద్దపీట.. ఏపీ అభివృద్ధికి మోదీ సర్కార్ భరోసా: మోమిన్ షబానాలి

మోదీ-నిర్మలమ్మల 'ఏపీ' విజన్ అద్భుతం..

ఇది అభివృద్ధి బడ్జెట్: మోమిన్ షబానా

**ఆత్మకూర్, శ్రీశైలం ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ఆర్థిక మంత్రి ఈరోజు ప్రవేశపెట్టిన బడ్జెట్ నవ్యాంధ్రప్రదేశ్ ప్రగతికి దిక్సూచి అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా కొనియాడారు. ఈ బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేవలం నిధుల కేటాయింపే కాదని, రాష్ట్ర భవిష్యత్తుపై కేంద్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. బడ్జెట్ విడుదలైన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.

**అమరావతికి ఆక్సిజన్:** రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు రాజధాని నిర్మాణం అని, దానికి ముగింపు పలుకుతూ అమరావతికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని ప్రకటించడం చారిత్రాత్మక నిర్ణయమని షబానా అన్నారు. "అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా మార్చేందుకు ప్రధాని మోదీ గారు కట్టుబడి ఉన్నారని ఈ బడ్జెట్ నిరూపించింది" అని ఆమె స్పష్టం చేశారు.

**పోలవరంపై స్పష్టత:** రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన నిధులపై కేంద్రం సానుకూలంగా స్పందించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. కేంద్రం ఇస్తున్న ఈ సహకారంతో ప్రాజెక్టు పనులు పరుగులు పెడతాయని ధీమా వ్యక్తం చేశారు..

**పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట:** విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, కొప్పర్తి మరియు ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నిధుల కేటాయింపు ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం రాబోతోందని ఆమె పేర్కొన్నారు. తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని చెప్పారు..

**వెనుకబడిన ప్రాంతాలకు అండ:** "రాయలసీమ, ఉత్తరాంధ్ర అభివృద్ధికి కేంద్రం ప్రత్యేక గ్రాంట్లను కేటాయించడం శుభపరిణామం. ఇది ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి సమతుల్యతను కాపాడుతుంది" అని షబానా వివరించారు. ఈ బడ్జెట్ మహిళలు, రైతులు, మరియు మధ్యతరగతి ప్రజల ఆశలను ప్రతిబింబించేలా ఉందని ఆమె కొనియాడారు. చివరగా, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న సహకారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, విపక్షాలు కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. రాణి మోమిన్ షబానా, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు తెలిపారు.

# శ్రీ తాతాలాలు స్వామి ఉరుసు ఉత్సవాలు ప్రారంభం



**క్రిష్ణగిరి ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో వెలసిన శ్రీతాత లాలు స్వామి ఉరుసు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉరుసులో భాగంగా ఆదివారం స్వామివారి దర్గాలో గంధం కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించారు. సోమవారం ఉరుసు సందర్భంగా రాత్రి కడప జిల్లా ఎర్రగుంట్ల గ్రామ వారి బృందశీ చే బాలబాలికలతో కోలన్న కార్యక్రమం నిర్వహిస్తారు. మంగళవారం స్వామి వారి దర్గా వద్ద కిస్తీ కార్యక్రమం ఉంటుందని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. శ్రీ తాతాలాలు స్వామి ఉరుసును పురస్కరించుకొని గ్రామంలో క్రికెట్ పోటీను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఇందులో మొదటి విజేతకు 15 116, రెండవ బహుమతి 10000 మూడవ బహుమతి 8000 రూపాయలు అందిస్తున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా కబడ్డీ పోటీలలో మొదటి బహుమతి 20000 రెండవ బహుమతి 15000 మూడవ బహుమతి 10000 నాలుగవ బహుమతి 5000 రూపాయలు చొప్పున విజేతలకు అందిస్తామన్నారు. 3వ తేది మంగళవారం పాల పళ్ళ వృషభాల రాతిదూలం పోటీలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఇందులో ప్రథమ విజేతకు 50,000, రెండవ బహుమతి 30,000, మూడవ బహుమతి 20000, నాలుగవ బహుమతి 15000,ఐదవ బహుమతి 10000, ఆరవ బహుమతి 8000, ఏడవ బహుమతి 6000 వేల రూపాయలు చొప్పున బహుమతులు అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పాల పళ్ళ రాతిదూలం పోటీలో పాల్గొనే వృషభాల యజమానులు 500 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. శ్రీ తాతా లాలు స్వామి ఉరుసు సందర్భంగా ఆదివారం నుండి బుధవారం వరకు గ్రామంలో భక్తులకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. ఈ ఉత్సవాలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

# ముఖ్య మంత్రిని అసభ్యకర పదజాలంతో దూషించిన అంబాటి. రాంబాబుని అరెస్టు చేయాలి.!



**నందికొట్కూరు ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్)** కర్నూలు పట్టణంలో ముఖ్య మంత్రి వర్యులు నారా.చంద్రబాబు నాయుడుని వై.ఎస్.ఆర్సి.పి నేత అంబాటి. రాంబాబు అసభ్యకర పదజాలంతో, దూషించి నందుకు దానికి నిరసనగా నంద్యాల జిల్లా టి.డి.పి అధ్యక్షురాలు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు.చరతరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీతో అంబాటి.రాంబాబు యొక్క దిష్టి బొమ్మను దహనం చేయడం జరిగినది. అనంతరం తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ కార్యదర్శి జి.నాగముని ద్వారా నాలుగవ పోలీస్ స్టేషన్లో అధికారులకు ముఖ్య మంత్రివర్యులు నారా.చంద్రబాబు నాయుడు గారిని అసభ్యకర, పదజాలంతో,దూషించినందున,వై.సీ.పీ నేత అంబాటి.రాంబాబుపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి అతనిని వెంటనే అరెస్టు చేయాలి. అని పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు గౌరు.జనార్ధన్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు.పురుషోత్తం రెడ్డి,తెలుగు యువత, తెలుగుదేశం పార్టీ నాయకులు వై.ప్రభాకర్ యాదవ్,నాగరాజు,మహేష్ గౌడ్,మాదన్న, రామాంజనేయులు,పార్వతమ్మ,వివిధ హోదాల చైర్మన్లు,డైరెక్టర్లు,క్లస్టర్ ఇంచార్జీలు, బూత్ ఇన్చార్జులు, టి.డి.పి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొనడం జరిగింది.

# ఏ పి సి పి ఎస్ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా జవ్వాది తెల్లబాబు ఎన్నిక.




**జి.మాడుగుల,ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** ఏ పి సి పి ఎస్ఏ జిల్లా--రాష్ట్ర కమిటీ తీర్మానం మేరకు రాష్ట్ర కార్యవర్గంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శ్రీ జవ్వాది తెల్లబాబును నూతనంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తనను ఎన్నుకున్న ఏ పి సి పి ఎస్ఏ రాష్ట్ర నాయకత్వానికి జవ్వాది తెల్లబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, సంఘ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఏ పి సి పి ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షులు కె. సతీష్, ప్రధాన కార్యదర్శి సిఎం దాసు, అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వెంకట రమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్, శ్రీనివాసరాజు, కూర్మరావు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం....



**చిలకలూరిపేట ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్);** పట్టణం సంజీవనగర్ కు చెందిన మేడబలిమి జాక్సాయ్ అనే చిన్నారికి క్యాన్సర్ వైద్య నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి 5లక్షల రూపాయల విలువైన ఎల్ ఓ సి. ను మాజీమంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అందచేశారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ గత ప్రభుత్వం రోగుల్ని పట్టించుకోకుండా, సిఎం అర్ ఎఫ్ ని నిలిపేసి పేద ప్రజల మరణానికి కారణం అయ్యింది, కానీ కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఆలా జరగకూడదు అని సి ఎం ఆర్ ఎఫ్. నిధుల్ని ప్రజలకు అందిస్తూ, వైద్యం చేయించుకోలేని వారికి ముందుగా ఎల్ ఓ సి. ఇచ్చి వారి వైద్యానికి సహాయం చేసి కూటమి ప్రభుత్వం వారిని ఆదుకుంటున్నది అని మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు...

# శెట్టిపల్లి లో ఘనంగా పైడితల్లి అమ్మవారి పండగ





**అనకాపల్లి జిల్లా నర్సీపట్నం ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం మండలం శెట్టిపల్లి గ్రామంలో శ్రీ పైడితల్లి అమ్మవారి పండగ గ్రామ ప్రజలు వైభవంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా నర్సీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి రాజన్న వీర సూర్యచంద్ర విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని గుడి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మేపాడ సత్య ప్రసాద్ దంపతుల సౌజన్యంతో మహా అన్నసంతర్పణ కార్యక్రమం ప్రారంభించారు భరతనాట్యం కళాకారులు సన్మానించి చెట్టుపల్లి గ్రామంలో పైడితల్లి అమ్మవారి పండగ సమయంలో అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెలగా వెంకటకృష్ణారావు అల్లాడు సురేష్ పంచడం హరినాథ్ ఎర్రంశెట్టి పాపారావు వైస్ ఎంపీపీ రత్నం మోపాడ మురళి మోపాడు ప్రసాద్ మాకిరెడ్డి వెంకటరమణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఆత్మకూరు పట్టణం నందు టిడిపి నాయకులు కార్యకర్తలు అంబటి దిష్టిబొమ్మ దగ్ధం



**ఆత్మకూర్, శ్రీశైలం ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** ఆత్మకూర్ పట్టణం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అవమానకర వ్యాఖ్యలను నిరసిస్తూ. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ,ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణంలో అంబటి రాంబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేసి, నిరసన ర్యాలీ చేపట్టి స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన ఆత్మకూరు మండల, పట్టణ తెలుగుదేశం పార్టీ శ్రేణులు.

# అమ్మవారి పండగకు సహకరించిన ఉద్యోగులను సత్కరించిన లింగంపేట గ్రామ పెద్దలు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల లింగంపేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవంగా సాంస్కృతి ఆజ్ఞతో కార్యక్రమాలు తో పాటు గుర్రపు పోటీలు గ్రామ ప్రజలు నిర్వహించి నందున వాటిని దివిజంగా పూర్తి చేసి ఎటువంటి ఆటంకంలో లేకుండా సహకరించిన నాతవరం పోలీసు సిబ్బంది వారికి నాతవరం మండల నాయకులు లింగంపేట గ్రామ నాయకులు చిరు సత్కారం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి సీనియర్ నాయకులు దేవాడ దొరబాబు తెలుగుదేశం పార్టీ నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ పారుపల్లి వెంకటరమణ సింగంపల్లి సన్యాసి దేవుడు శెట్టి గోపి గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

అఖండ భూమి

సోమవారం 02-02-2026

# శ్రీ కొలను భారతీదేవీ అమ్మవారికి నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి ప్రత్యేక పూజలు...!!

భీష్మ ఏకాదశి సంధర్భముగా శ్రీ చండీ హోమం

పూజల్లో..బైరెడ్డి.రాజశేఖరరెడ్డి.మాజీ ఎమ్మెల్యే.నందికొట్కూరు.



**నందికొట్కూరు ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం శివపురం గ్రామ సమీపం,ప్రశాంత వాతావరణంలో,ప్రకృతి రమణీయంగ,నల్లమల అరణ్యంలోని చారు ఘోషినీ నది ఒడ్డున భారతదేశం నామంతో శ్రీ కొలను భారతీదేవీగా, దేశం లోనే రెండవ చదువుల తల్లి శ్రీ సరస్వతీ దేవీగా నిత్య పూజలు అందుకుంటున్న అమ్మవారు ఇక్కడ ఉండడం మన ప్రాంతం అదృష్టమని బైరెడ్డి అన్నారు.మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఆదివారం నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.శ్రీ కొలనుభారతీ క్షేత్రంలో ప్రతి సంవత్సరము శ్రీ కొలనుభారతి అమ్మవారి దివ్య అనుగ్రహముతో పూజ్యశ్రీ సద్గురువు శ్రీ సరస్వతి నారాయణస్వామి ఆశీస్సులతో 67వ భీష్మ ఏకాదశి కార్యక్రమం పూజ్య శ్రీ శ్రీశ్రీ శివయోగేంద్ర సరస్వతి వారి అమృత హస్తములతో వేదపండితులు మాడుగుల నాగేంద్రశర్మ అర్చన బృందం విశేష పూజలు ఆదివారము చతుర్దశి (పౌర్ణమి) రోజు శ్రీ కొలనుభారతి క్షేత్రం నందు శ్రీ భీష్మ ఏకాదశి సంధర్భముగా ఉదయం 05-00 గం.లకు అమ్మవారికి మంగళ వాయిద్యములచే మేలుకొలుపు 05-30 ని.లకు పంచామృత అభిషేకము, అలంకరణ మహానివేధన కార్యక్రమము నిర్వహించారు. 07-30గం.లకు శ్రీ లక్ష్మి గణపతి హోమము,శ్రీ చండీ హోమము (సామూహిక నవచండీ హోమము 54 జంటలచే) శ్రీ మహాసరస్వతి హోమము,అనంతరము తీర్ధ ప్రసాద వితరణ చేశారు.నంద్యాల జిల్లా లోని వివిధ ధార్మిక సంస్థల ప్రతినిధులు, ఆర్.యస్.యస్.విశ్వహిందూ పరిషత్, భజరంగ్దల్, సమరతీసేవ ఫౌండేషన్,వాసవీ సంఘాలు,వాసవీ మహిళా సంఘాలు,భజన సంఘాలు పాల్గొన్న 67 వ భీష్మ ఏకాదశి పూజాల్లో భాగంగా నిర్వహించిన మాఘ శుద్ధ పౌర్ణమి శుభ సందర్భంగా శ్రీ చండీ హోమం లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖరరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి టీ.డీ.పీ నాయకులు శ్రీనాథ్ రెడ్డి,మాజీ ఎం.పీ.పీ వెంకటేశ్వర్లు, శివారెడ్డి,మూగి. తిమ్మారెడ్డి,రామచంద్రారెడ్డి,శివపురం మాజీ సర్పంచ్ శ్రీనివాసులు,మాజీ జడ్పీటీసీ నాగేశ్వరావు, మల్లెల పుల్లారెడ్డి, చిన్న గుమ్మాడాపురం రాజు,నందికుంట మధుసూదన్ రెడ్డి తదితరులు బైరెడ్డి. రాజశేఖర్ రెడ్డి వెంట పూజల్లో పాల్గొన్నారు.

# గ్రూప్ -2 లో ఉద్యోగం సాధించిన మేగవత్. మోహన్ నాయక్



**మార్కాపురం ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా మాగుటూరు తండా అర్ధవీడు మండలంలో గ్రూప్ -2 లో ఉద్యోగం సాధించిన మేగవత్. మోహన్ నాయక్ గా/రా.శ్రీరాములు. నాయక్ తల్లీ గంగులు బాయి స్కూల్ 1వ తరగతి నుండి 4వ తరగతి వరకు మాగుటూరు తండా యం పి పి. స్కూల్ 5వ తరగతి నుశీడి. 10.వ తరగతి వరకు ఏపీఎస్ డబుల్ ఆర్ దర్శి కాలేజీ ఉమా మహేశ్వర ఒంగోలు డిగ్రీ వాసవి డిగ్రీ కాలేజీలో, గ్రూప్ -2.ఫస్ట్ టైమ్ వచ్చింది. హెచ్ ఓ డి స్కూల్ అఫ్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ పోస్ట్ వచ్చిందన్నారు.

# జ్యోతుల నవీన్ ప్రమాణ స్వీకారోత్సవానికి భారీ బైక్ ర్యాలీతో చిట్యాల బాబ్జి



**ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ప్రమాణ స్వీకారం ఉత్సవంలో భాగంగా ఆదివారం భారీ జన సమీకరణ బైక్స్ ర్యాలీతో తెలుగు తమ్ముళు కూటమి ప్రభుత్వం కార్యకర్తలతో చిట్యాల.బాబ్జి తంగేళ్ల అప్పారావు దారబల్ల సద్గుణమూర్తి కందుల జెమిని ఆధ్వర్యంలో భారీ జనసమీకరణ తో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా రెండో సారి ప్రమాణ స్వీకారం చేస్తున్న జ్యోతుల నవీన్ కు మద్దతుగా సుమారు 150 బైకులు 2 బస్సులు నాలుగు కార్లతో కాకినాడ బయలుదేరి ప్రమాణ స్వీకారోత్సవ సభలో పాల్గొని శుభాకాశీక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గండేపల్లి మండలం తెలుగు రైతు అధ్యక్షుడు చిట్యాల అప్పారావు నక్క కృష్ణ పల్లా.ప్రసాదు నీలాద్రి రావుపేట సీనియర్ టిడిపి నాయకులు పరిమి సత్యనారాయణ. ం అప్పారావు దోనాద్రి ఏసుబాబు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# సమ్మక్క సారక్కలకు పట్టు వస్త్రాలు సమర్పించిన మేకల బండ చెంచు గిరిజన మహిళలు



**శ్రీశైలం ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం మేకల బండ చెంచు గిరిజన నివాసితులు దాదాపు 50 మందితో ట్రస్ట్ బోర్డు నెంబర్ గుడ్ల గంగమ్మ,ఆధ్వర్యంలో శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల పట్టు వస్త్రాలతో పాటు కుంకుమ గాజులు సంప్రదాయ దుస్తులతో భక్తిశ్రద్ధలతో వారి చెంచు కాలనీ నుండి ర్యాలీగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి కు పూజలు చేసిన, అనంతరం శ్రీశైల దేవస్థానం ఈ ఓ శ్రీనివాస రావు. మరియు ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమేష్ నాయుడు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో . శ్రీశైల దేవస్థానం బస్సులో మేడారం జాతరకు బయలుదేరారు ఈ సందర్భంగా సమ్మక్క సారక్కల జాతర సందర్భంగా అమ్మవార్ల పట్టు వస్త్రాలు జంపన్న వాగు నుండి ఊరేగింపుగా బయలుదేరి సమ్మక్క సారక్కల కు భక్తిశ్రద్ధలతో శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ప్రత్యేక పూజలు చేసి బయలుదేరి మేడారం సమ్మక్క సారక్క జాతరలో అమ్మవార్లకి పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగినది వారితోపాటు కొమురం భీం ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై ఆశీర్వాదం ఉపాధ్యక్షులు పిట్ట భ్రమరాంబ పార్వతి. దేవస్థానం డ్రైవర్ వై కోటేశ్వరరావు.కుడుముల బయన్న అంజమ్మ,తోకల అనుమమ్మ,దంసాని శీను,. గుండ్ల నాగలింగం.,దంసాని అంజయ్య,. పిట్ట పోతురాజు. గంసాని లింగయ్య. చెవుల సరస్వతి. కుడుముల రుప్పిని,కుడుముల.గుండ్ల మల్లమ్మ..మల్లీ,లక్ష్మి.. చెవుల మల్లమ్మ.శ్రీశైలం మేకల బండ .చెంచు గిరిజన మహిళలు యువత వృద్ధులు తదితరులు పాల్గొన్నారు,,,,,.

# వాకపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదం బాధితలు కుటుంబాలను పరామర్శించిన మురళిరాజు

ప్రతి నిరుపేదకు అండగా నిలుస్తున్న మురళిరాజు





**ప్రత్తిపాడు ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు మండలం వాకపల్లి గ్రామానికి చెందిన దాట్ల నూకయ్య,ముసలమ్మ పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల వారి ఇళ్లు అగ్ని ప్రమాదంలో కాలిపోవడం జరిగింది అగ్ని బాధితురాలు ముసలమ్మ పరామర్శించి ఆ నిరుపేద కుటుంబానికి 10,000 రూపాయలులి ఆర్థిక సాయం అందజేసి భవిష్యత్తు రోజుల్లో వారు ఇల్లు నిర్మిస్తే వారికి ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అండగా అండగా ఉంటుందని భరోసా కల్పించిన పత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ మురళికృష్ణం రాజు ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు బర్ల గోవింద్ వైస్ సర్పంచ్ గుళ్ళ ఏడు కొండలు ,బూత్ కమిటీ కన్వీనర్ అవ్వా ఆదినారాయణ ,బొల్లం తాతారావు ,కిల్లాడి శివ ముడదా శ్రీను వార్డ్ నెంబర్ గింజాల సత్తిబాబు దాట్ల ప్రసాద్ దాట్ల తాతాజీ నెలపర్తి రమణ ,ఇసరపు శ్రీను ,గుళ్ళ సుధాకర్ ,పేర్ల దేవానందం ,కోర్మా ముసలయ్య ,గొర్ల దుర్గ ప్రసాద్ ,జువ్వల దొరబాబు కోన బాబ్జి దాడి పుత్రయ్య ,పెండ్యాల అబ్బ నానిపల్లి నాని మారెళ్ళ అప్పన బాబు జువ్వల రాజు వైఎస్ఆర్సిపి ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు

# లింగంపేటలో శ్రీ మహాలక్ష్మి అమ్మ జాతర ఘనంగా నిర్వహించిన కమిటీ సభ్యులు





**అనకాపల్లి జిల్లా నాత వరం మండలం ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల లింగంపేట గ్రామంలో శ్రీశ్రీశ్రీ మహాలక్ష్మి అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించారు ఆదివారం వేకు జామినే అమ్మవారికి పూజలు అభిషేకములు నిర్వహించి అనంతరం భక్తుల దర్శనార్థం సకల సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు అనంతరం సాయంత్రం మూడు గంటలకు గుర్రపు పందాలు ఏర్పాటు చేయడం జరిగింది మొదటి బహుమతిగా విక్రమ్ గుర్రం రామన్నపాలెం రెండో బహుమతిగా రాఖీ చిన్ని గుర్రం కోటనందూరు గ్రామం రాఖీ గుర్రం కోటనందూరు గ్రామం మహాలక్ష్మి గుర్రం నాలుగో బహుమతిగా రాజుపేట అగ్రహారం ఐదో బహుమతిగా వైజాగ్ సరీపు గుర్రం గెలుపొందడం జరిగిందని వారికి నగదు బహుమతి ఇచ్చి సత్కరించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యూత్ అధ్యక్షులు దేవాడ దొరబాబు తెలుగుదేశం పార్టీ నాతవరం మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ గన్నవరం కోఆపరేటివ్ బ్యాంక్ సొసైటీ అధ్యక్షులు సింగంపల్లి వివిధ రాజకీయ పార్టీ నాయకులు సన్యాసి దేవుడు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడియా నర్సీపట్నం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పట్టం రాజబాబు గ్రామ పెద్దలు మహిళలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# చిడివలస నుండి కివర్ల వరకు నాణ్యత లేని బిటి రోడ్డు నిర్మాణం

కాంట్రాక్టు ఆడింది అట పడింది పాట.

చోద్యం చూస్తున్న సంబంధిత ఇంజినీరింగ్ శాఖా..





**అల్లూరి జిల్లా అనంతగిరి ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లా అనంతగిరి మండలంలో లొంగపర్తి పంచాయతీ చిడివలస నుంచి కివర్ల పంచాయతీ మీదుగా నుండి బొంగిజ వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుంది, కానీ ప్రస్తుతం కల్వర్టు పనులు వేస్తున్నారు అయితే కల్వర్టు వేసే ముందు కిందన సిమెంట్ తో కాంక్రీట్ వేయాలి కానీ మట్టి మీదే కల్వర్టు గొట్టం వేస్తున్నారు, దీనికి కారణం మారుమూల పంచాయతీ కావడంతో గిరిజన ప్రజలకు ఎస్టిమేషన్ లెక్కలు తెలియదు అని ఇష్ట రాజ్యాంగ గుతేదారుడు బిటి రోడ్డు, కల్వర్టు నిర్మాణం చేస్తున్నారు,దీనికి తోడు ట్రైబల్ వెల్ఫర్ డి ఈ. జె ఈ.పర్యవేక్షణ లేకపోవడమే అని జై భారత్ నేషనల్ పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు బి. చంటిబాబు, జిల్లా ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేస్తూ పని ప్రదేశంలో పర్యవేక్షణ చేసి నాణ్యమైన రోడ్డు నిర్మాణం చేసే విదంగా కాంట్రాక్టు పై చర్యలు తీయనుకోవాలని గ్రామస్తులు తో పాటు బి. చంటిబాబు డిమాండ్ చేస్తున్నారు

# ముఖ్యమంత్రి చంద్రబాబు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబుని రాజకీయాల నుంచి బహిష్కరించాలి

డాక్టర్ గ్లోరి యానెట్ బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి తెలుగుదేశం పార్టీ



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ ఫిబ్రవరి 1 (అఖండ భూమి న్యూస్) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని వారిని పార్టీలకతీతంగా రాజకీయాల నుంచి బహిష్కరించాలని డాక్టర్ గ్లోరి యానెట్ బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి మండిపడ్డారు చట్టం ముందు ఎవరు అతీతులు కారని చట్టాన్ని చేతిలోకి తీసుకున్న వాళ్ల పరిస్థితి ఎలా ఉంటుందో ఇప్పుడు చూస్తున్నారు. అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలకు పోలీసులు అరెస్టు చేయడం చట్టం తన పని తను చేసుకుపోతుందనుటలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు గతంలో చేసిన ఇప్పుడు చేస్తున్న గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి నాయకులు ఎవరైనా చట్టానికి అతీతులు కారు. చట్టం తన పని తను చేసుకు పోతుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ ప్రపంచమే రాష్ట్రం వైపు చూసేలా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారు ప్రధాని మోదీ సహా ప్రపంచ స్థాయి నేతలకు చంద్రబాబు ఒక ఆదర్శం రాష్ట్రంలో మళ్ళీ బూతుల సంస్కృతిని తెరపైకి తెస్తున్న వైసీపీ నేతలు రాజకీయాన్ని కలుషితం చేస్తూ గొడవలు, హత్యలకు వైసీపీ ప్రయత్నిస్తోంది గతంలో అసెంబ్లీ సాక్షిగా మా అధినాయకుడు ముఖ్యమంత్రి కుటుంబాన్ని అంబటి రాంబాబు అవమానించారు నేడు అంబటి ఒక మతిస్థిమితం లేని వ్యక్తిగా ప్రవర్తిస్తూ మా అధినాయకుడు పై దుర్భాషలాడుతున్నారు అంబటి రాంబాబును రాజకీయాల నుంచి బహిష్కరించాలి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడిన అంబటి నైనను మరి ఇతర గ్రామస్థాయి మరియు రాష్ట్రస్థాయి నాయకులను కూడా ముందు ముందు అందరినీ చట్టానికి అప్పగిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము మాది క్రమశిక్షణ గల పార్టీ మహిళలను గౌరవించే పార్టీ మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేసిన పార్టీ మాది శాసనసభ్యులు వేగేశన నరేంద్ర తరపున బాపట్ల పార్లమెంట్ నాయకులు ప్రజల తరపున ఈ అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఇలాంటివి మరల పునరావృత్తమైతే మా యొక్క నిరసన తీవ్రంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తూన్నాను అని తెలియజేశారు

# అనంతగిరిలో ఆర్టీసీ బస్సు నిలుపుదలపై ప్రజల ఆందోళనబస్టాప్ లో ఆర్టీసీ బస్సు నిలుపుదల చేయాలి...?



**అల్లూరి జిల్లా అనంతగిరి ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలం అనంతగిరి గ్రామంలో ఆర్టీసీ బస్సు నిలుపుదల విషయంలో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి శనివారం మండల కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద బస్సు కోసం ప్రయాణికులు ఎదురుచూస్తుండగా, అక్కడ ఆపకుండా సుమారు ఒక కిలోమీటరు దూరంలో ఉన్న డ్రైవర్ బంధువుల ఇంటి ముందే బస్సును నిలుపుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులు మరియు వృద్ధులు ఎక్కువగా నష్టపోతున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న సదరు డ్రైవర్పై ఆర్టీసీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ప్రజల సమస్యను గుర్తించి అధికారులు వెంటనే స్పందించి, మండల కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దనే బస్సును నిలిపేలా చర్యలు తీసుకోవాలని అనంతగిరి వాసులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నత అధికారులు శనివారం నాడు~ా 35 0057 గల బస్సు లలో ఉన్న డ్రైవర్ ను శాఖ పరమైన చర్యలు చేపట్టాలని ప్రజలు ఉద్యోగస్తులు కోరుతున్నారు.

# బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన





**(రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** బాల్య వివాహాలను అరికట్టడం సమాజంలోని మన అందరి బాధ్యత అని చెరుకుపల్లి శివాలయం ప్రధాన అర్చకులు రావూరి రఘునాధ శర్మ అన్నారు. శనివారం చెరుకుపల్లి గ్రామంలోని ఏడు అంగనవాడి కేంద్రాల ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శివాలయం ప్రధాన అర్చకులు రఘునాధ శర్మ మాట్లాడుతూ బాల్య వివాహాల కారణంగా చిన్నతనంలోని ఆరోగ్యకరమైన సమస్యలతో పాటు మానసిక ఒత్తిడిలు కు గురవుతారని అన్నారు. తద్వారా పుట్టబోయే పిల్లలకు కూడా పలు రకాలే ఆరోగ్య, సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. చిన్నతనంలో వివాహం ద్వారా కుటుంబ పరిస్థితులపై తగిన అవగాహన లేకపోవడం, ఒత్తిడి పరిస్థితులను తట్టుకోలేక తరచు మనస్పర్ధలు చోటుచేసుకుని భార్యాభర్తలు విడిపోవడానికి మరియు కుటుంబం విచ్ఛిన్నం అవటానికి దారి తీస్తుందని స్థానిక చర్చి పాస్టర్ ముప్పాల నిరీక్షణ రావు అన్నారు. ఆయన స్థానికులకు వివరించారు. అంతేకాకుండా బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని అటువంటి చర్యలకు ఎవరైనా పాల్పడితే వాటిని ఖండించడమే కాకుండా స్థానికులు తక్షణమే అంగనవాడి ,పోలీస్, సంబంధిత శాఖలకు తెలియపరచడం ద్వారా వాటిని త్వరితగతిన నిర్మూలించవచ్చునని అంగన్వాడి కార్యకర్తలు స్థానికులకు సూచించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అన్నపురెడ్డి సాంబశివరావు, మల్లేశ్వరి, సిహెచ్ వెంకటేశ్వరమ్మ ,బి శైలజ, జి లక్ష్మీ తిరుపతమ్మ, జి నాగమణి, పి నిర్మలాదేవి, జి లెనినా , ఆశా కార్యకర్తలు ,స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# నన్నూరు గ్రామంలో ముస్లిం స్మశాన వాటిక కావాలని వినతిపత్రం



**నందికొట్కూరు ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో ముస్లిం సోదరులకు స్మశాన వాటిక కావాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు. చరతరెడ్డికి నన్నూరు ముస్లిమ్స్ వినతిపత్రం సమర్పించడం జరిగింది.పాణ్యం ఎమ్మెల్యే దానికి స్పందించి రెవెన్యూ అధికారులతో మాట్లాడి ఒక ఎకరా స్థలాన్ని ముస్లిం వారికి పంపిణీ చేయడం జరిగినది.ముస్లిం సోదరులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు గౌరు.జనార్దన్ రెడ్డి,ఏపీ.ఈ. డబ్ల్యు.ఐ.డి.సి రాష్ట్ర డైరెక్టర్ జి.నాగముని,మండల కన్వీనర్ నాగిరెడ్డి,టిడిపి నాయకులు గోవిందరెడ్డి, కాజామియా, విశ్వేశ్వర్ రెడ్డి, విజయుడు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నన్నూరు గ్రామ ప్రజలు,కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొనడం జరిగినది.

# శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి భక్తుల విరాళం



**శ్రీశైలం ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పథకానికి,యం. నాగేంద్రబాబు విజయవాడ వారు విరాళం రూ. 1,00,116/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్నాయుడువారికి అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి. ఈ కార్యక్రమములో పర్యవేక్షకులు పి. దేవిక కూడా ఉన్నారు.

# కుండలేశ్వర క్షేత్రంలో త్రిశూల స్నాన, చక్రస్నాన మహోత్సవములు



**కాట్రేనికోన ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ కోనసీమశైవక్షేత్రం " కుండలేశ్వరంలో గత 5 రోజులుగా జరుగుతున్నటువంటి కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా ఈరోజు మాఘ పౌర్ణమి ఆదివారం " మహామాఘి " పర్వదినం సందర్భంగా ఆలయంలో శేష హోమ, మహా పూర్ణాహుతి కార్యక్రమాలు పూర్తిచేసుకుని వృద్ధ గౌతమి నదీ తీరం నందు త్రిశూల స్నాన మహోత్సవం మరియు క్షేత్రపాలకుడైన వేణుగోపాల స్వామి చక్రస్నాన మహోత్సవములు దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి సారధ్యంలో శైవాగమ విధానముగా టీటీడీ వార్షిక సత్కార పండితులు బ్రహ్మశ్రీ కాళ్లకూరి సూరిపండు శివాచార్య వారి బ్రహ్మత్వం లో అర్చకులు కాళ్ళకూరి కామేశ్వరరావు గారి పర్యవేక్షణలో అలాగే వేణుగోపాల స్వామి వారి చక్రస్నాన మహోత్సవాలు వైఖానస ఆగమ విధానముగా వైభవోపేతముగా నిర్వహించిరి . ఒకేసారి శివకేశవ త్రిశూల చక్రస్నాన మహోత్సవాల్లో పాల్గొనడం జన్మజన్మల అదృష్టం గా భావించి అక్కడికి వచ్చిన గ్రామస్తులు మరియు వందలాది యాత్రికులు ఈ త్రిశూల స్నాన చక్రస్నాన మహోత్సవాల్లో పాల్గొని తరించిరి...

# ముద్రగడను కలిసిన కాకినాడ పార్లమెంట్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు దాట్ల సూర్యనారాయణరాజు





**ప్రత్తిపాడు ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు కాకినాడ పార్లమెంట్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు దాట్ల సూర్యనారాయణ రాజు మాజీ మంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిఏసి సభ్యులు గౌరవ శ్రీ ముద్రగడ పద్మనాభం ని ప్రతిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ని వారి నివాసం కిర్లశీపూడిలో కలిసి సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న కూటమి ప్రభుత్వ ఆగడాలు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరంగా జరుగుతున్న అంశాలను వారు చర్చించారు అనంతరం ప్రత్తిపాడు వైసీపీ కోఆర్డినేటర్ గిరిబాబు పరిశీలకులు సూర్యనారాయణ రాజు ఇటీవల కాకినాడ పార్లమెంటు పరిధిలోని ప్రతిపాడు నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపి పార్టీ బలోపేతానికి సంబంధించి క్షేత్రస్థాయిలో జరుగుతున్న అంశాలను ఇరువురు కలిసి చర్చించారు. పార్టీపరంగా గ్రామ మండల నియోజకవర్గ కమిటీల నియామక విషయాలు పై చర్చ జరిగింది ఇప్పటికే చాలా గ్రామాలకు పార్టీ కమిటీలను రూపొందించడం జరిగిందని నియమించిన కమిటీ సభ్యుల వివరాలు కూడా కంప్యూటర్ నమోదు పూర్తయిందని కోఆర్డినేటర్ గిరిబాబు పరిశీలకులు సూర్యనారాయణ రాజు కి వివరించారు. నియోజకవర్గ పార్టీ శ్రేణులు కార్యకర్తలు పార్టీ పరంగా జరుగుతున్న కార్యక్రమాలకు ఉత్సాహంగా హాజరై సహకరిస్తున్నారని ప్రత్తిపాడు వైసిపి కోఆర్డినేటర్ గిరిబాబు ఆయనకు తెలియ చేశారు.

# ఎదల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి

స్పీకర్ అయ్యన్నపాత్రుడు





**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ వన్ అంత అండగా నిలుస్తుందని రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల ఇనపాత్రుడు అన్నారు నర్సీపట్నంలో స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో నియోజవర్గం పరిధిలో నాతవరం మండలం ఎంబి పట్నం గ్రామానికి చెందిన అంక రెడ్డి నూకరాజు కు 1,59,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో నాతవరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ ఎం బీ పట్నం సీనియర్ నాయకులు పల్లి బాపన నాయుడు బర్రె తాతబాబు చరణ్ పార్టీ నాయకులు తదితరులు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది

అఖండ భూమి
సోమవారం 02-02-2026

# పౌర్ణమి సందర్భంగా,శ్రీశైల గిరిప్రదక్షిణ





**శ్రీశైలంఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** పౌర్ణమి సందర్భంగా ఈ రోజు దేవస్థానం శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నది. శ్రీస్వామిఅమ్మవార్ల మహామంగళహారతుల అనంతరం ఈ గిరిప్రదక్షిణ ప్రారంభవుతుంది. ఆలయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధరమండపం, అంకాళమ్మ ఆలయం, నందిమండపం, బయలువీరభద్రస్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయ రహదారిపైకి చేరుకుంటుంది. అక్కడి నుండి సారంగధర మఠం మీదుగా సాగి హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్దకు చేరుకుంటుంది. హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషాసురమర్ధిని, రుద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనంలోకి చేరుకుంటుంది. రుద్రవనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగుస్తుంది. శ్రీశైలక్షేత్రములోని ప్రాచీనమఠాలను, ఆలయాలను భక్తులచేత దర్శింపజేయిస్తూ వారిలో భక్తిభావాలను మరింతగా పెంపొందింపజేయాలని, అదేవిధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించడం జరుగుతోంది. గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులందరికీ ప్రదక్షిణానంతరం శ్రీస్వామివార్లదర్శనం కల్పించబడుతోంది.

# ప్రజా సమస్యలపై 'ఆమరణ దీక్ష'కు సిద్ధం

జగ్గంపేట కాంగ్రెస్ ఇంచార్జ్ మరోతి శివగణేష్



**గోకవరం, ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గంలో పేరుకుపోయిన ఐదు ప్రధాన సమస్యల పరిష్కారం కోసం త్వరలో 'ఆమరణ నిరాహార దీక్ష' చేపట్టనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, న్యాయవాది మరోతి శివగణేష్ తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ముందు ప్రధానంగా ఈ డిమాండ్లను ఉంచారు కాలుష్యం వెదజల్లుతున్న అస్సాగో పరిశ్రమను తరలించాలి. ఏలేరు కాలుష్యం, అక్రమ మైనింగ్ అరికట్టి ఆధునీకరణకు నిధులు ఇవ్వాలి. జెట్టి గ్రానైట్స్ పేలుళ్లు నిలిపివేసి రైతుల బోరుబావులను రక్షించాలి. పుష్కర తాళ్లూరి లిఫ్ట్ పునరుద్ధరించి, రైతులకు నష్టపరిహారం చెల్లించాలి. ప్రభుత్వ ఆసుపత్రికి కేటాయించిన 8.75 ఎకరాల సీలింగ్ భూమి ఆక్రమణను అడ్డుకుని, 100 పడకల ఆసుపత్రి, సిబ్బందిని మంజూరు చేయాలి. ఈ సమస్యల పరిష్కారానికి నియోజకవర్గంలోని ఏదో ఒక గ్రామంలో ఆకస్మికంగా దీక్ష ప్రారంభిస్తామని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# శ్రీశైల దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు







**శ్రీశైలం ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా ప్రగతి నృత్యాకళాట్రస్ట్, బళ్ళారి, కర్ణాటక రాష్ట్రం వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, మూషికవాహన, భో...శంభో, శివశివ శంకరా, శివతాండవం, లింగాష్టకం తదితర గీతాలకు శ్రావ్య, లక్ష్మి, శ్రీనిధి, దీక్షిత, విజయలాస్య, మోక్షిత తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# అక్రమ ఆక్వా చెరువుల తవ్వకాలకు రంగం సిద్ధం



**కాత్రేనికోన, ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** కాత్రేనికోన లో అనుమతులు లేకుండా అక్రమ చెరువుల తవ్వకాలకు రంగం సిద్ధం చేస్తున్నారు. పంచాయతీ పరిధిలోని ఎన్.కొత్తపల్లి వెళ్ళే ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న భూములను చెరువులు గా మార్చేందుకు ఆదివారం పనులు చేపట్టారు. ఇక్కడ చెరువులు తవ్వితే తాగునీరు కలుషితం అవ్వడం, బావులు, బోరులో ఉప్పునీరు వచ్చి కనీసం వాడకానికి కూడా నీరు లేని పరిస్థితి ఏర్పడుతుంది. దీంతో గత ఐదేళ్లుగా చెరువులు తవ్వకాలకు వ్యతిరేకంగా స్థానిక ప్రజలు పోరాడుతున్నారు. స్థానికంగా ఆక్వా చెరువుల కారణంగా ఇప్పటికే పరిసర ప్రాంతాల్లో తాగునీరు కరువయ్యింది. చెరువుల తవ్వకాలు పై సంబంధిత శాఖల అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# వికసిత్ భారత్ దిశగా కేంద్ర బడ్జెట్: మట్టా మంగరాజు



**గోకవరం ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** దేశాన్ని 'వికసిత్ భారత్-2047' దిశగా నడిపించేలా కేంద్ర బడ్జెట్ ఉందని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా మంగరాజు, బీజేపీ మండల అధ్యక్షుడు ఇనకోటి బాపన్నదొర పేర్కొన్నారు. గోకవరం మండలంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఆదివారం బీజేపీ శ్రేణులు 2026-27 కేంద్ర బడ్జెట్ ప్రసంగాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలు, రైతులు, మహిళలు, యువతకు పెద్దపీట వేసిందన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ పరిమితి రూ.5 లక్షలకు పెంపు, ఎంఎస్ఎంఈలకు రూ.7 లక్షల కోట్లు, దేశవ్యాప్తంగా 7 హైస్పీడ్ కారిడార్ల నిర్మాణం, విద్యా, వైద్య నిధులపై పన్ను తగ్గింపు వంటి నిర్ణయాలు చారిత్రాత్మకమని కొనియాడారు. ప్రతి జిల్లాలో బాలికలకు వసతి గృహాలు, దివ్యాంగుల కోసం ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కోన వెంకట సురేష్, మండల ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు, రైల్వే బోర్డ్ మెంబర్ బత్తుల వెంకన్నబాబు, అడపా సతీష్, అడపా దొరబాబు, ముమ్మిడివరపు రామకృష్ణ, వేగి సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

# లీడర్లు కార్యకర్తల మధ్యన చిచ్చు పెట్టి రెచ్చగొడుతున్నారు

-కాంగ్రెస్ సీనియర్ నాయకుడి ఆవేదన..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పార్టీ కోసం కష్టపడే కార్యకర్త 10,15 సంవత్సరాల నుండి కార్యకర్త నుండి లీడర్ గా ఎదగాలని పార్టీని నాయకులను నమ్ముకుంటే లీడర్లేమో కార్యకర్తల మధ్య చిచ్చు పెట్టి రెచ్చగొట్టి డబ్బులు ఇచ్చినోడికి జై కొడుతున్నారని, పదవుల కోసం కలలు కన్నా కార్యకర్తల కడుపు కొడుతున్నారని, కష్టపడ్డ కార్యకర్తల ఉసురు తగిలిన ఏ పార్టీ నాయకుడు బాగుపడినట్టు చరిత్రలో లేదని ఒక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సోషల్ మీడియాలో పెట్టి ఆయన ఆవేదనను వ్యక్తం చేయడం పై సంచలనం సృష్టించింది. మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇలా కామెంట్ చేయడంపై పార్టీకి నష్టం జరుగుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

# కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన జ్యోతుల నవీన్

జగ్గంపేట నుంచి కాకినాడ దాకా జన జాతర వేలాది మోటార్ సైకిల్ తో ర్యాలీ..

రావులమ్మ తల్లి ఆలయం వద్ద 11 50 నిమిషాలకు రిజిస్టర్లో సంతకం పెట్టిన జ్యోతుల నవీన్







**కాకినాడ జిల్లా జగ్గంపేట ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** జ్యోతుల నవీన్ కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు జగ్గంపేట రావులమ్మ తల్లి ఆలయం వద్ద ఉదయం 11: 50 నిమిషాలకు జిల్లా అధ్యక్షుడిగా రిజిస్టర్ లో సంతకం బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి రావులమ్మ వారిని దర్శనం చేసుకున్నారు. వివిధ మతాలకు చెందిన గురువులు జ్యోతుల నవీన్ కు ఆశీస్సులు అందించారు. అనంతరం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే పరుపుల సత్యప్రభ, ఎమ్మెల్సీ పెరాబత్తుల రాజశేఖర్, తదితర ప్రజా ప్రతినిధులతో పాటు జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు వేలాదిగా తరలివచ్చి జ్యోతుల నవీన్ శుభాకాంక్షలు తెలియజేసి వేలాది మోటార్ సైకిల్ తో ర్యాలీగా బయలుదేరి కాకినాడవెళ్లారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ గారి రాజకీయ వారసుడిగా రంగప్రవేశం చేసినా, నవీన్ తనకంటూ ఒక ప్రత్యేక ఇమేజ్‌ను సొంతం చేసుకున్నారు అని. పదవులు ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌కు వెన్నుదన్నుగా నిలవడంలో ఆయన సిద్ధహస్తులు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోనూ కార్యకర్తలతో నేరుగా సంబంధాలు కలిగి ఉండటం ఆయనకున్న అతిపెద్ద బలం అని అందుచేత ఈరోజు జగ్గంపేట నుండి కాకినాడ వరకు జన సునామీ తలపించిందని వారు పదవి ఉన్న లేకున్నా ప్రజల కోసం పనిచేసే నాయకులని కాకినాడ జిల్లాలో తెలుగుదేశం పార్టీ సమర్థవంతంగా నడిపించి ముఖ్యమంత్రి చంద్రబాబు, టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆశీస్సులతో రెండోసారి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా నియమితులై ఈరోజు అంగరంగ వైభవంగా ప్రమాణస్వీకారం చేసి బాధ్యత స్వీకరిస్తున్నారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కట్టమన్నారు - వెంటపడి కట్టేశారు

-ఒకటి కాదు రెండు కాదు -35 లక్షల 50 వేలు..

-అభ్యర్థులు,షూరిటీ, ప్రతిపాదించే వారి బకాయిలను చెల్లించేశారు..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, కుళాయి బిల్లు కట్టండి కట్టండి అని బిల్ కలెక్టర్లు ఇంటి చుట్టూ తిరుగుతూ ఎంత చెప్పినా వినలే, మేము కట్టము ఏమి చేసుకుంటారో చేసుకోండి, కుళాయి కనెక్షన్ పీకేస్తారా పీకేయండి అని దమ్ కి ఇచ్చిన వారే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు మున్సిపాలిటీకి ఎలాంటి బకాయిలు లేవని నో డ్యూ సర్టిఫికెట్ కోసం అభ్యర్థులు మున్సిపల్ అధికారుల చుట్టూ తిరిగి వంగ నామాలు పెట్టి బ్రతిమిలాడి కట్టేశారు. అభ్యర్థుల ఇళ్లకు సంబంధించిన కులాయి, ప్రాపర్టీ టాక్స్, లే కాకుండా షూరిటీల ఇళ్లపై ఉన్న బకాయిలను సైతం క్యూ కట్టి చెల్లించేశారు. గత నెల 28,29,30 మూడు రోజుల్లో 6,50,500. రూపాయలు టాక్స్ రూపంలో రాగా. సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న కులాయి బిల్లు లు మూడు రోజుల్లో రెండు లక్షల పదివేలు, ఒక్కొక్క అభ్యర్థి ఎన్ఓసి సర్టిఫికెట్ కోసం వెయ్యి రూపాయల చొప్పున 5 లక్షల ఆదాయం సమకూర్చింది. మొత్తానికి 2026 మున్సిపాలిటీ ఎన్నికల్లో 32,50,000 లాభం సమకూరింది.

# 20వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు -అభివృద్ధి పనులు

-వినయ్ రెడ్డి సహకారంతో..

-మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ మున్ను ఆధ్వర్యంలో..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలోని 20వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ మున్ను ఆధ్వర్యంలో ఇందిరమ్మ జిల్లా నిర్మాణం పనులు, అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు, ఉచిత బస్సు, విద్యుత్తు, 500 కే సిలిండర్, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, వినయ్ రెడ్డిల నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, వినయ్ రెడ్డి సారధ్యంలో ఆర్మూర్ పట్టణం అభివృద్ధి చెందుతుందని, 20 వార్డులో నడవలేని స్థితిలో ఉన్న రోడ్డులు, ఇప్పుడు బి టి రోడ్డు లతో తరతర మెరుస్తున్నాయని, వినయ్ రెడ్డి నాయకత్వంలో 2026 మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక వార్డులు గెలుచుకొని మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండాను ఎగరవేస్తామని మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ మున్ను తెలిపారు.

# 24వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి విస్తృత ప్రచారం

-మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సహకారంతో..

-గెలుపే దిశగా అడుగులు వేస్తున్న మట్టల శ్రావణ్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశించి భంగపడ్డ మట్టెల శ్రావణ్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీలో చేరి ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్నారు. విజయమే లక్ష్యంగా పనిచేయాలని 10 రోజులు కష్టపడి పని చేస్తే విజయం వరిస్తుందని జీవన్ రెడ్డి చెప్పిన మాటలను ఆచరిస్తూ ఉదయం మధ్యాహ్నం రాత్రి అనే తేడా లేకుండా ఓటర్ దేవుళ్లను కలిసి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. జీవన్ రెడ్డి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, ఆర్మూర్ పట్టణంలో కాకుండా నియోజకవర్గంలో జీవన్ రెడ్డిని చేసిన అభివృద్ధి, బి టి రోడ్ లే ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇంతవరకు చేసింది ఏమీ లేదని, తను 24వ వార్డుకు చెందిన వ్యక్తిని, తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, వార్డును అభివృద్ధి చేస్తూ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటానని మట్టెల శ్రవణ్ 24వ వార్డులో విస్తృత ప్రచారం చేస్తున్నారు,

# కాంగ్రెస్‌లోకి గొట్టిముక్కుల సర్పంచ్, ఐదుగురు వార్డు సభ్యుల చేరిక

ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో పార్టీలోకి ఆహ్వానం



**వికారాబాద్. ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ సమక్షంలో వికారాబాద్ మండలం గొట్టిముక్కుల గ్రామ సర్పంచ్ సంగీత లింగంతో పాటు ఐదుగురు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి పార్టీ కండువా కప్పి వారికి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కిషన్ నాయక్, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, జాఫర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గొట్టిముక్కుల సర్పంచ్ సంగీత లింగం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల సంక్షేమానికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు తమను ఆకర్షించాయని పేర్కొన్నారు. వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో గొట్టిముక్కుల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, గ్రామాభివృద్ధిని వేగవంతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

# జంగం రెడ్డిపల్లిలో వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సాహంగా ముగింపు

ప్రథమ బహుమతి జంగం రెడ్డిపల్లి జట్టుకే



**గండీడ్. ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** జంగం రెడ్డి పల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ఆదివారం ఉత్సాహభరితంగా ముగిసింది. ఈ పోటీల్లో జంగం రెడ్డిపల్లి గ్రామ జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. విజేత జట్టుకు నిర్వాహకులు నగదు బహుమతి రూ.9,000 అందజేశారు. రెండో స్థానంలో రుసుంపల్లి గ్రామ జట్టు నిలిచి నగదు బహుమతి రూ.5,000ను సొంతం చేసుకుంది. గ్రామీణ యువత క్రీడా ప్రతిభను వెలికి తీసేలా ఈ టోర్నమెంట్ నిర్వహించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తాయని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇవి దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో జంగం రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అనసూయమ్మ, గండీడ్ గ్రామ సర్పంచ్ భగవంతు రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ బాలయ్య, వెంకన్న గౌడ్, మాజీ సర్పంచ్ హనుమంతు పాల్గొన్నారు. అలాగే గ్రామస్తులు రమేష్ రెడ్డి, కోస్గి వెంకటేష్, సంటెం శేఖర్ తదితరులు హాజరై క్రీడాకారులను అభినందించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ వాలీబాల్ టోర్నమెంట్ గ్రామంలో పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చిందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

# మహిళల క్రికెట్ పోటీలు యువతకు స్ఫూర్తి

మహబూబ్‌నగర్‌లో హైదరాబాద్ -- ఉత్తరాఖండ్ మహిళల క్రికెట్ పోటీలు ప్రారంభం




**మహబూబ్‌నగర్. ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎండీసీఏ క్రికెట్ మైదానంలో హైదరాబాద్ క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ -- ఉత్తరాఖండ్ మహిళల క్రికెట్ పోటీలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏపీ జితేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మైదానంలోకి వెళ్లి రెండు జట్ల క్రీడాకారిణులను పరిచయం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. మహిళా క్రీడాకారిణులు ప్రదర్శిస్తున్న క్రీడాస్ఫూర్తి, పోరాటస్ఫూర్తి దేశవ్యాప్తంగా యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని ఆయన అన్నారు. మహిళా క్రికెట్‌కు పెరుగుతున్న ఆదరణ దేశంలో క్రీడా రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్నదానికి నిదర్శనమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహం, ఐక్యత, ఆత్మవిశ్వాసంతో క్రీడాకారిణులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. క్రీడా రంగంలో మహిళలు మరిన్ని విజయాలు సాధించి, కొత్త శిఖరాలను అధిరోహిస్తారనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. మహిళా క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలు, ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిధులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను తిలకించారు.

# మోదీ ప్రభుత్వం నాలుగు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

ఈనెల 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

భారత దేశ కార్మికవర్గం,అన్ని ట్రేడ్ యూనియన్లు కలిసి ముందుకు సాగుదాం.



**బెల్లంపల్లి పిబ్రవరి 01(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలోని టీఎన్టీయూసీ కార్యాలయంలో ఆదివారం బెల్లంపల్లి రీజియన్ సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ,కేంద్ర ప్రభుత్వపు కార్పొరేట్ అనుకూల ఫాసిస్ట్ దాడికి వ్యతిరేకంగా విస్తృతమైన,నిరంతర ఐక్య పోరాటాన్ని నిర్మిద్దాం అని టీఎన్టీయూసీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా కార్మిక సంఘాల చేసి నాయకులు మాట్లాడుతూ...మోదీ నాయకత్వంలోని ఎన్.డి.ఎ. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైన 4 లేబర్ కోడ్‌లను తక్షణమే అమలు చేయాలనే ప్రకటనను అలాగే కేంద్ర నియమాలు ఇంకా నోటిపై చేయబడని కోడ్‌లను వారం రోజుల్లో అమలు చేయాలనే విధానాన్ని తీవ్రంగా ఖండించింది.బీహార్ ఎన్నికల పర్యవసానంగా వచ్చిన విజయాన్ని అడ్డుపెట్టుకుని ప్రభుత్వం ఈ ప్రకటన చేసింది.80 కోట్ల మంది ప్రజలు 5 కిలోల ఉచిత రేషన్‌పై ఆధారపడటం,కొన్ని వేల రూపాయల నగదు బదిలీలకు స్పందించే ప్రజల యొక్క దయనీయమైన లేమి వంటి వాస్తవాలను కూడా ప్రభుత్వం విస్మరిస్తోంది.కార్మిక వ్యతిరేక మార్పులను అత్యధిక మెజారిటీ ట్రేడ్ యూనియన్లు పూర్తిగా వ్యతిరేకించాయి. సంప్రదింపుల కోసం ట్రేడ్ యూనియన్లు చేసిన విజ్ఞప్తులనుకేంద్రం పట్టించుకోలేదు.ఈ కోడ్‌లను వ్యతిరేకిస్తున్నందున అనేక రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా నిబంధనలు రూపొందించలేదు.అయినప్పటికి ప్రభుత్వం ఈ విధాన అమలుకు ఫోనుకుతున్నది కార్మిక వర్గానికి అనుకూలంగా ఉండే,ఏ వాదనను కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. నిజం ఏమిటంటే,భారతదేశంలోని అత్యధిక శాతం శ్రామిక శక్తి అసంఘటిత రంగంలో ఉంది.భారతదేశంలోని అధిక శాతం ఉద్యోగాలు తాత్కాలికమైనవి. చాలా తక్కువ మంది మాత్రమే కనీస వేతనాలు లేదా ఈఎస్ఐ,పిఎఫ్ వంటి ప్రయోజనాలు పొందుతున్నారన్నారు. లేదా వారికి చట్టపరమైన హోదా ఉంది. ఈ కోడ్‌ల ప్రకటన ప్రభుత్వాలు, పెట్టుబడిదారులు ఇప్పటివరకు కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కూడా ఉల్లంఘించే వాతావరణాన్ని సృష్టిస్తుంది. యూనియన్‌గా ఏర్పడటానికి మరియు పోరాడటానికి కష్టపడి సాధించుకున్న హక్కులపై ఈ కోడ్‌లు దాడి చేస్తాయి మరియు కార్మికులపై కార్పొరేట్ దాడికి మరింత ఊతమిస్తాయి.ఉద్యోగాల్లోకి తీసుకోవడం, తీసివేయడం (ఎఱతీవ ఖఅ౦ ఫీఱతీవ), నిరవధిక పని గంటలు, ప్రజాస్వామ్య హక్కులపై ఆంక్షలు విధించడం కోసం కార్పొరేట్‌లు చాలా కాలంగా ఒత్తిడి చేస్తున్నాయి. ఇది కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గంపై చేస్తున్న సంపూర్ణమైన,దారుణమైన దాడి. ఇది కార్పొరేట్‌ల సేవలో భాగంగా తేబడింది. ఇది అడవులు మరియు ఖనిజ సంపదను కార్పొరేట్‌లకు అప్పగించడానికి ఉద్దేశించిన ప్రయత్నాలకు తోడుగా సాగుతోంది. కార్మిక వర్గం కలిసి ఐక్యంగా పోరాడాలని కోరుతున్నది.కార్పొరేట్ అనుకూల ఫాసిస్ట్ మోదీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి.పార్లమెంటరీ ప్రతిపక్ష పార్టీల నాయకత్వంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కోడ్‌లను అమలు చేయడానికి రూపొందించిన నిబంధనలను రద్దు చేయాలని అలాగే 4 కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేయాలని మేము కోరుతున్నామన్నారు. మోదీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాన్ని వ్యతిరేకించాలని,ఈ కార్పొరేట్ అనుకూల దాడికి వ్యతిరేకంగా అత్యంత విస్తృత వేదికపైకి రావాలని మేము మరోసారి కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.పోరాటం నుండి స్ఫూర్తి పొందుదాం,4 కోడ్‌ల రద్దుకు ఒత్తిడి చేయడానికి అఖిల భారత కార్మిక వర్గం యొక్క నిరంతర ప్రతిఘటన వివిధ పోరాట రూపాలలో ఐక్య కార్యాచారణ ఉద్యమాన్ని రూపొందిద్దామన్నారు.ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హెచ్ఎంఎస్, నాయకులు ఎండి.వజీఆర్ ఐఎఫ్టియు నాయకులు ఎండి.చాంద్ పాషా, టిఎన్టియుసి నాయకులు టి.మణిరాం సింగ్,టిఎస్యుఎస్ నాయకులు నీరటి రాజన్న,ఏఐఎఫ్టియు నాయకులు మేకల పోచన్న,ఎస్జీకేఎస్ నాయకులు అంబాల మహేందర్,టియుసిఐ నాయకులు గోగర్ల శంకర్,అంజయ్య,బొల్లు మల్లయ్య,టి. రమణయ్య తదితరులు పాల్గొన్నారు...

అఖండ భూమి

సోమవారం 02-02-2026

# అనాధలకు. మున్సిపల్ వర్కర్లకు అల్పాహారం పంపిణీ

**రంగారెడ్డి ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** అనాధలకు, మునిసిపల్ వర్కర్స్ కు అల్పాహారం పంపిణీ చేసిన ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధి డా. రాజు హైదరాబాద్ సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ వైస్ చైర్మన్ డా. వై. ఆర్. ఆర్. మోహన్ రావు రాజు. ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం రోడ్ ప్రక్కల ఉన్న అనాధలకు, మునిసిపల్ వర్కర్స్ కు హైదరాబాద్ నగరంలో అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తమ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు అన్నీ ప్రాంతాల్లో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా నేడు హైదరాబాద్ నగరంలో చాలా ప్రాంతంలో అల్పాహారం పంపిణీ చేశామన్నారు. సమాజంలో ఏ ఒక్కరూ కూడా ఆకలితో అలమటించకూడదు అని మానవత్వంతో తాము ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం చట్టం దృష్టిలో అందరూ సమానులే అని గ్రహించి తమ సంస్థ నియమ నిబంధనలు ప్రకారం అందరికీ సామాజిక న్యాయం చేయాలనే సహృదయంతో తమ వంతుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మాలాగే ప్రతి ఒక్కరూ తమకు తోచినంతగా పేదలకు, అనాధలుకు సహాయం చేస్తే పేదరికాన్ని నిర్మూలన చేయచ్చు అన్నారు. తమకు ప్రభుత్వం సహకారం ఉంటే, ప్రభుత్వ పెద్దల సహకారం ఉంటే ఇంకా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ దిశెట్టి రమ, ఐటి సెల్ జాయింట్ డైరెక్టర్ శరత్ తదితరులు పాల్గొన్నారు.అనాధలకు, మునిసిపల్ వర్కర్స్ కు అల్పాహారం పంపిణీ




చేసిన ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధి డా. రాజు.హైదరాబాద్ సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ వైస్ చైర్మన్ డా. వై. ఆర్. ఆర్. మోహన్ రావు ( రాజు ) ఆధ్వర్యంలో రోడ్ సైడ్ ఉన్న అనాధలకు, మునిసిపల్ వర్కర్స్ కు హైదరాబాద్ నగరంలో అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తమ జాతీయ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు అన్నీ ప్రాంతాల్లో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా నేడు




హైదరాబాద్ నగరంలో చాలా ప్రాంతంలో అల్పాహారం పంపిణీ చేశామన్నారు. సమాజంలో ఏ ఒక్కరూ కూడా ఆకలితో అలమటించకూడదు అని మానవత్వంతో తాము ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం చట్టం దృష్టిలో అందరూ సమానులే అని గ్రహించి తమ సంస్థ నియమ నిబంధనలు ప్రకారం అందరికీ సామాజిక న్యాయం చేయాలనే సహృదయంతో తమ వంతుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మాలాగే ప్రతి ఒక్కరూ తమకు తోచినంతగా పేదలకు, అనాధలుకు సహాయం చేస్తే పేదరికాన్ని నిర్మూలన చేయచ్చు అన్నారు. తమకు ప్రభుత్వం సహకారం ఉంటే, ప్రభుత్వ పెద్దల సహకారం ఉంటే ఇంకా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ దిశెట్టి రమ, ఐటి సెల్ జాయింట్ డైరెక్టర్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

# అచ్చమైన తెలంగాణ కవి మోతుకూరి అశోక్ కుమార్...



మెలకువ తీరం పుస్తకావిష్కరణలో ప్రముఖ కవి నందిని సిధారెడ్డి ...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రచయితల సంఘం కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ప్రముఖ కవి మోతుకూరి అశోక్ కుమార్ రచించిన "మెలకువ తీరం" కవితా సంపుటి ఆవిష్కరణ కార్యక్రమం ఈరోజు విద్యా నగర్ లోని సీనియర్ సిటిజన్ ఫోరం సమావేశపు హాలులో చాలా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు, ప్రముఖ కవి డాక్టర్ నందిని సిధారెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ కవి తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాళేశ్వరం శంకరం అధ్యక్షత వహించారు. డాక్టర్ వి శంకర్ పుస్తక పరిచయం చేశారు. తెరసం కామారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రుద్రంగి రమేశ్ , సుప్పని సత్యనారాయణలు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. ముఖ్య అతిథి డాక్టర్ నందిని సిధారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పల్లె నుడికారాన్ని, అస్తిత్వ భాషను, తెలంగాణ పలుకుబడులను ఒడిసి పట్టిన కవి మోతుకూరి అశోక్ కుమార్. మనిషి జీవితంలోని విభిన్న పార్శ్వాలు, మనిషిని యాంత్రికంగా మార్చుతున్న దృశ్యాన్ని అద్భుతమైన కవిత్వంగా మలచారు. మూడు దశాబ్దాలుగా తనదైన శైలిలో నిబద్ధతతో కవిత్వం రాస్తున్న సృజన కారుడు మోతుకూరి అశోక్ అన్నారు. సభాధ్యక్షులు నాళేశ్వరం శంకర్ మాట్లాడుతూ అశోక్ కవిత్వం ప్రజలలో సామాజిక స్పృహను, ప్రగతిశీల చైతన్యాన్ని మేలు కొలపుతుందని, రంగుల తోట అనే కవిత ఇందులోని కవితలకు మేనిఫెస్టో లాంటిదని కొనియాడారు.మెలకువ తీరం పుస్తకం పరిచయం చేసిన ప్రముఖ కవి, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వి శంకర్ మాట్లాడుతూ ఇందులోని కవితల నేపథ్యం, కవి దృక్పథం గురించి వివరించారు. లితెలంగాణ పల్లె ఆత్మను పట్టుకొని ఇక్కడి యాసను, భాషను చక్కని శిల్పంతో చిత్రించారు అన్నారు. ఆత్మీయ అతిథి తెరసం జంటనగరాల అధ్యక్షుడు కందుకూరి శ్రీరాములు, ప్రముఖ గజల్ కవి సూరారం శంకర్, కవులు సిహెచ్ ప్రకాశ్, సిరిగాద శంకర్, గారు పెరుముల కైలాస్, వడ్ల రమేష్, సాయిలు, టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అనిల్ కుమార్, జిల్లా అధ్యక్షులు చింతల లింగం, అంజయ్య సి. ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్ XIIలో 83 మంది బాలకార్మికులకు విముక్తి

మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా నెల రోజుల పాటు ప్రత్యేక దాడులు

54 కేసులు నమోదు -- చదువుల వైపు పిల్లల మళ్లింపు

జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్--ఠ×× కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లావ్యాప్తంగా నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో 83 మంది బాలకార్మికులను విముక్తి కల్పించినట్లు జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్ తెలిపారు. జనవరి 1 నుంచి 31 వరకు నెల రోజుల పాటు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు పరిశ్రమలు, వ్యాపార సముదాయాలు, హోటళ్లు, దుకాణాలు తదితర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టాయి. ఈ తనిఖీలలో బాలబాలికలను అక్రమంగా పనిలో పెట్టుకున్నట్లు గుర్తించి వారిని రక్షించినట్లు ఎస్పీ తెలిపారు. విముక్తి పొందిన వారిలో 7 మంది బాలికలు, 76 మంది బాలురు ఉన్నారని వెల్లడించారు. వీరిలో తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు 51 మంది (3 బాలికలు, 48 బాలురు) కాగా, ఇతర రాష్ట్రాలకు చెందినవారు 32 మంది (4 బాలికలు, 28 బాలురు) ఉన్నట్లు వివరించారు. బాలకార్మికులను అక్రమంగా పనిలో పెట్టుకున్న యాజమాన్యాలపై చట్టప్రకారం చర్యలు తీసుకొని మొత్తం 54 కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. బాలకార్మికుల నిర్మూలనలో భాగంగా ఎలాంటి రాజీ లేకుండా కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. విముక్తి పొందిన పిల్లలను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యుసీ)కి అప్పగించామని, అక్కడ వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం పిల్లలను తిరిగి చదువుల వైపు మళ్లించేలా సూచనలు చేసి, సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. బాలకార్మికత్వం పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ప్రమాదకరమైన సామాజిక సమస్యగా మారుతోందని ఎస్పీ డి.జానకి ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిదని పేర్కొంటూ, ఈ తరహా అక్రమాలపై ఇకపై కూడా నిరంతరం దాడులు కొనసాగుతాయని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా బాలకార్మికులు కనిపిస్తే వెంటనే డయల్--100 లేదా 1098 చైల్డ్ హెల్ప్‌లైన్కు సమాచారం అందించాలని ప్రజలను జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ ఆపరేషన్ స్మైల్--ఠ×× కార్యక్రమానికి అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం నోడల్ అధికారిగా వ్యవహరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని బాలకార్మికులకు విముక్తి కలిగేలా సమర్థంగా పనిచేసిన ఆపరేషన్ స్మైల్ బృందం సభ్యులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# చప్పట్ల కోసం కేటాయింపులు, ప్రజలను వంచించడానికి కోతలు

కాగితాలపై పులులు, ఖర్చులలో పిల్లలు....

మోడీ బడ్జెట్ అంటేనే మోసాల బడ్జెట్...

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు...

**ఆలేరు ఫిబ్రవరి 1. (అఖండభూమి న్యూస్):** మాటలు కాదు చేతలతో చూపిస్తాం అనే మోడీ ప్రభుత్వం, ప్రజలను మాటలతో మభ్యపెట్టి, చేతలతో దయవంచనకు గురిచేస్తోందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ ఆరోపించారు. ఆదివారం నాడు అఖండభూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ఈ బడ్జెట్ మొత్తం ప్రజల కోసం (ఉత్పత్తి వర్గాలకు కోసం) కాదని అన్నారు. కార్మికులు, కర్షకులు, గ్రామీణ ప్రాంతాల పేద ప్రజల కోసం కాకుండా కార్పొరేట్ల కోసం రూపొందించిన లెక్కల మాయాజాలం మాత్రమే స్పష్టం చేశారు. ప్రధానంగా గ్రామీణ అభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం, సామాజిక సంక్షేమ మంత్రి రంగాలకు కోతలు పెట్టారని ఆరోపించారు. విద్యారంగంలో గతంలో 1.28.650 ఉండగా ప్రస్తుతం 1.21.949 కోట్లు, వైద్యం 98.311 ఉండగా 94.651 కోట్లు ఉన్నాయని చెప్పారు. వ్యవసాయ అనుబంధ రంగాలు 1.58, 838 ఉండగా 1.21949 కోట్లు, గ్రామీణ అభివృద్ధికి 2.65.817 ఉండగా 2.2750 కోట్లు కేటాయించాలని తెలిపారు. సోషల్ వెల్ఫేర్ 60.052 ఉండగా 50, 000 మాత్రమే కేటాయించారని అన్నారు. అర్బన్ డెవలప్మెంట్ కోసం 96.777 ఉండగా 57. 000 కోట్లు మాత్రమే కేటాయించాలని చెప్పారు. హౌసింగ్ కార్పొరేషన్ కోసం గతంలో 52.000 ఉండగా 34,000 కోట్లు మాత్రమే కేటాయించాలని తెలిపారు. జల జీవమిషన్ (గ్రామీణ మంచినీరు) కోసం గతంలో 67.000 ఉండగా కేవలం 17 వేల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. అంగన్వాడి 4 వేల కోట్ల కోత, ఎస్సీ పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ వెయ్యి కోట్లు కోత విధించగా, ఎస్టి సంక్షేమం 200500 కోట్లకు విధించిందని అన్నారు. ఉపాధి హామీ పథకానికి కేటాయించిన నిధులు కొత్త పనుల కోసం కాకుండా పాత బకాయిలు తీర్చడానికి మాత్రమే సరిపోతాయని తెలిపారు. 125 పని దినాలు ఇస్తామంటూ 95 వేల కోట్లు కేటాయించామని గొప్పలు చెప్పడం నిజానికి ప్రజలను మోసం చేయడమేనని ఆరోపించారు. 125 రోజుల పని దినాలు కల్పించేందుకు మూడు లక్షల కోట్లు కావాలని స్పష్టం చేశారు. గరీబి హటావో అని మాట్లాడడం నరేంద్ర మోడీ ఆడుతున్న పచ్చి అబద్ధమని అన్నారు. మోడీ ప్రభుత్వం బడ్జెట్ ప్రజల



సంక్షేమం కోసం కాకుండా కార్పొరేట్ శ్రేయస్సు కోసం రూపొందించినట్లుగా ఉందని ఆరోపించారు. ప్రస్తుత బడ్జెట్ తో సంక్షేమం పోయి, కార్పొరేట్ శ్రేయస్ కోసం వచ్చిందని అన్నారు. లౌకిక తత్వం పక్కనపెట్టి హిందుత్వం వైపు మళ్ళిందని ఆరోపించారు. ఇది ప్రజలకు నష్టమని, ధనవంతులకు మాత్రమే లాభమని అభివర్ణించారు. ఈ బడ్జెట్ వ్యతిరేకంగా ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు....



# నాలుగు కోట్ల భవన సముదాయానికి శంకుస్థాపన ద్వారా ప్రజలకు న్యాయం అందుబాటులోకి వస్తుంది

జస్టిస్ శ్యామ్ కోసి కే శరత్...




**రామన్నపేట ఫిబ్రవరి 1. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో నాలుగు కోట్ల భవన సముదాయానికి ఆదివారం నాడు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జస్టిస్టి శ్యామ్ కోసికే శరత్ హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ భవనాలు పూర్తయితే ప్రజలకు న్యాయం అందుబాటులోకి వస్తుందని అన్నారు. జస్టిస్ కోనూరు లక్ష్మణ్ మాట్లాడుతూ రామన్నపేటలో భవన సముదాయం త్వరగా నిర్మించి అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. నిర్మాణంలో అనేక ఆటంకాలు ఉంటాయని, వాటన్నింటిని అధిగమించి పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ విజయసేన్ రెడ్డి, జస్టిస్ సృజన కళాసికం, జస్టిస్ నరసింహారావు నందికొండ, జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా ఎస్పీ అఖిలేష్, సీనియర్ సివిల్ జడ్జి సబితా, జూనియర్ సివిల్ జడ్జి శిరీష, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి మజీద్, సీనియర్ న్యాయవాదులు యాపల కృష్ణారెడ్డి, అశోక్ కుమార్, కంపాటి యాదగిరి, ఉపాధ్యక్షుడు యాదాద్రి యాదయ్య, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, జినుకుల ప్రభాకర్, హనుమంతు గౌడ్, రామదాసు, ప్యానల్ లాయర్ మామిడి వెంకట్ రెడ్డి, ఎజిపి సుక్క శ్రవణ్ కుమార్, బి అశోక్ కుమార్, జగతయ్య, డేవిడ్ బాలరాజు, దినేష్, శ్రీశైలం, స్వామి, రమేష్, అజీజ్, జితేందర్, తదితరులు పాల్గొన్నారు...

# సైబరాబాద్ లో వీకెండ్..స్పెషల్ డ్రంక్. డ్రైవ్

340 మందిపై కేసులు..



**సైబరాబాద్ ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు.ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 340 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 275 ద్విచక్ర వాహనదారులు, 14 ఆటోలు, 48 కార్లు, 03 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ ఆధారంగా కేసులను వర్గీకరిస్తే --- 273 మంది 35 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 46 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 21 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే,భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్ 105 కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్. కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం (26.01.2026--31.01.2026)లో మొత్తం 257 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.వీరిలో 05 మందికి జరిమానా, జైలు శిక్ష, 12 మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 240 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు

# ముమ్మరంగా మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వంలోకి నీలం మధు..





**రంగారెడ్డి ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** చిట్కుల్ పోచమ్మ గుడిలో పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారానికి ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నీలం మధు ఆధ్వర్యంలో ప్రజారాన్ని ముమ్మరం చేశారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఆయా వార్డులలో ప్రచారం ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందన్నారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ప్రచారంలో పాల్గొన్నారు. తన స్వగ్రామం చిట్కుల్ నుంచి మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ఆయన పోచమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ 5,6, వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో కలిసి ఇంటిఇంటికి ప్రచారం సాగించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఆయన ముందుకు సాగారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు 6 గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని దగ్గర చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని వివరించారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో నిర్లక్ష్యం చేయబడిన అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలను అందిస్తూ రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నాడని తెలిపారు.నూతనంగా ఏర్పడిన ఇస్నాపూర్ మున్సిపాలిటీకి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 15 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆ నిధులతో ప్రజలకు కావలసిన రోడ్లు, డ్రైనేజీలతో పాటు తాగునీటి సరఫరా పైప్ లైన్ నిర్మాణాలు మొదలు పెడతామన్నారు. ఈ ప్రాంత ప్రజలు విజ్ఞతతో ఆలోచించి మన ప్రాంత అభివృద్ధికి విశేషంగా సహకరిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో 6వ వార్డ్ అభ్యర్థి సుంకరి రవీందర్, 5వ వార్డ్ అభ్యర్థి సంగన్నగారి జ్యోతి, కాంగ్రెస్ శ్రేణులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# కేసీఆర్‌పై రాజకీయ వేధింపులు ఆపాలి హన్వాడలో బీఆర్ఎస్ నిరసన



**హన్వాడ. ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుపై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులకు పాల్పడుతోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో హన్వాడ మండల కేంద్రంలో నిరసన ర్యాలీ, ధర్నా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, ప్రతిపక్ష నాయకులపై కక్షపూరిత చర్యలను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ఆరోపణలతో రాజకీయ ప్రతీకారానికి దిగుతుందన్నారు. ప్రజల సమస్యలను పక్కనపెట్టి, ప్రతిపక్షాన్ని అణచివేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ పనిచేస్తోందని విమర్శించారు. ఇలాంటి చర్యలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని, ప్రజల పక్షాన నిలబడి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నిరసన కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కరుణాకర్ గౌడ్, బోడ నరేందర్, కొండ లక్ష్మయ్య, చెన్నయ్య, జంబులయ్య, నాగన్న, శ్రీనివాసులు, మాధవులు గౌడ్, ఖాజా గౌడ్, యాదయ్య, వెంకటయ్య, బాలకృష్ణయ్య, కేశవులు, గంగయ్య, కృష్ణ, వెంకటేశు, రాము తదితరులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చెడు సాంగత్యం తో కుటుంబాలు నాశనం అవుతున్నాయి

(దుస్త్ర్యాచా సంగతినే స్వతాచా పత్నిచ ఘాత్) మరాఠీ దండోరా.



**బాబాసాగర్ ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** కొమురంభీం జిల్లా, చింతల మానేపల్లి మండలం, బాబాసాగర్ గ్రామం లో కీ. శే. దుర్గం విట్టల్ జ్ఞాపకార్తంగా వీరి గృహం లో రాతిరి జాగారం కోసం. భూరేపల్లి గ్రామ యువత నిర్వహించిన మరాఠీ దండారి కార్యక్రమం నిర్వాహకులు"జాడి విశ్వనాత్, అల్లూరి దివాకర్, గాంధార్ల కృష్ణ మరియు వారి బృందం" ఆధ్వర్యంలో మంచి అర్థ వంతమైన శీర్షిక తో రూపొందించిన సరికొత్త మరాఠీ దండారి కార్యక్రమం. నేటి యువత మరియు పెద్ద వారు సైతం చెడు వ్యాసనాలకు బానిసలుగా మారి, జూదం, గుట్కా, మట్కా, మద్యపానం,ఈవిటింజ్ వంటి చెడు అలవాట్లకు బానిసై,ప్రమాదాలకు గురై మరణిస్తున్నారు, అనారోగ్యం పాలై కుటుంబాలకు దూరమవుతున్నారు, కన్నా తల్లి దండ్రులకు, బంధు మిత్రులకు శోకం మిగిలిస్తున్నారు అనే భావం తో ఈ మరాఠి దండారి ను నిర్వహించడం జరిగింది. ఈ దండారి లో స్నేహితుని చెప్పుడు మాటలు విని, వ్యాసనాలకు కు బానిసయి, అదనపు కట్నం కావాలని వేధించి కట్టుకున్న భార్యను కడ తేర్చుతాడు అని భావం.ఈ దండారి కార్యక్రమం ఎందరో హృదయాలను కదిలించింది, ఇది చూసిన వారిలో ఏ ఒక్కరైనా మారుతారు అనే ఉద్దేశ్యం తో మరాఠీ దండారి ను నిర్వహిస్తున్నామని, కార్యక్రమ నిర్వాహకులు అడ్వాకెట్ అల్లూరి దివాకర్, గాంధర్ల కృష్ణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం. విజయ్, కిరణ్, తిరుపతి, దేవాజీ,లింగయ్య, దేవాజీ, పాండురంగ్,మల్లయ్య, రతన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్. సి.పురంలో మందుమూల మల్లన్న జాతరలో... పుష్ప నాగేష్,బేరి రామచంద్ర యాదవ్...



**రంగారెడ్డి ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** కార్పొరేటర్ పుష్ప నాగేష్ ఆహ్వానం మేరకు రామచంద్రపురం కురుమ సంఘం ఆధ్వర్యంలో మందుముల మల్లన్న జాతర కళ్యాణోత్సవానికి తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. కార్పొరేటర్ పుష్ప నాగేష్ , కురుమ సంఘం ఆధ్వర్యంలో రామచంద్రపురంలో మందుముల మల్లన్న జాతర కళ్యాణోత్సవానికి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ కళ్యాణోత్సవ కార్యక్రమం జాతరలో పాల్గొని భగవంతుని పూజలు చేసి పసుపు కుంకుమలు సమర్పించి, భగవంతుడు అందరినీ చల్లగా చూడాలని ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుభిక్షంగా ప్రజలు జీవిం చాలని భగవంతుని ప్రార్థించడం జరిగింది ముఖ్యంగా పెద్దలందరినీ కలిసి దేవాలయము అభివృద్ధి చెందడం చాలా సంతోషదాయకం దేవాలయం ఇకముందు కూడా అభివృద్ధి చెంది జనాలు సుభిక్షంగా ఉండే విధంగా భగవంతుని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుష్ప నాగేష్ తో పాటు, బేరి రామచంద్ర యాదవ్ , సంగారెడ్డి జిల్లా యాదవ మహాసభ అధ్యక్షులు ఐలేష్ యాదవ్,బి.సి ప్రధాన కార్యదర్శి రమేష్ యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్. సీనియర్ ముఖ్య నాయకులు పాములేటి యాదవ్,బూరుగడ్డ నగేష్ ఆలూరు గోవింద్ ఒగ్గు బిక్షపతి నర్సింలు ఐలాపురం ఐలేష్ మల్లేష్ పెరుగు ఐలేష్ యాదవ్ పెరుగు రమేష్ యాదవ్. ఏ. రామచంద్ర కుర్మా, సాయన్న రామచందర్ యాదవ్ యాదవ పెద్దలు యాదవ సమాజం రామచంద్రపురం నుండి అభిమానులు పటాన్చెరువు నుండి ప్రజలు పాల్గొని పూజలు చేసి జాతర అనుభవాన్ని పచుకోవడం జరిగిందన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

అఖండ భూమి

సోమవారం 02-02-2026

## హైదరాబాద్ వాసులకు పోలీసుల హెచ్చరిక.. రోడ్లపై టెంట్లు వేస్తే కఠిన చర్యలు.. 3 ఏళ్ల జైలు శిక్ష



**రంగారెడ్డి ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ వాసులకు హెచ్చరిక.. ఇంట్లో ఫంక్షన్ ఉంది.. రోడ్లపై టెంట్లు వేస్తామంటే ఇకపై కుదరదు. భాగ్యనగరంలో శుభకార్యాలు లేదా ఫంక్షన్ల పేరుతో ఇళ్ల ముందు ఉన్న ప్రధాన రహదారులను ఆక్రమించి టెంట్లు వేసే వారిపై పోలీసులు ఇప్పుడు ఉక్కుపాదం మోపుతున్నారు.

## గొంగిడి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు



**ఆలేరు ఫిబ్రవరి 1.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలోని బొడ్రాయి సమీపానికి చెందిన పలువురు ఆదివారం నాడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో బిల్లా రాములు, బండారు వెంకయ్య. బిల్ల శ్రీను. బండారు సుబ్బయ్య. బండారు సాంబయ్యతో పాటు 60 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె వారికి పార్టీ కండువాలు మెడలో వేసి, సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ కౌన్సిల్ అభ్యర్థి పోరెడ్డి జయ శ్రీనివాస్. మైనార్టీ నాయకులు ఎండి గోరెమియ, మాణిక్యాల ఈశ్వర్, రామ్మూర్తి. తోట భాస్కర్. బండారు రాజశేఖర్, శీలం రామకృష్ణ, తోట సుబ్బారావుతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు....

## గ్రామంలో బెల్ట్ షాపుల నిషేధానికి ప్రజా ఉద్యమం

### సర్పంచ్కు వినతిపత్రం అందజేత....




**గుండాల ఫిబ్రవరి 1. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని మరిపడిన గ్రామంలో ఆదివారం నాడు ఒక కీలకమైన సామాజిక బాధ్యత కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. గ్రామంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న అక్రమ బెల్టు షాపుల వలన యువత, కుటుంబాలు, మహిళలు, పిల్లలు తీవ్రంగా కబోతున్న నేపథ్యంలో ఈ దుష్ప్రవర్తనకు చమర గీతం పాడాలనే ఉద్దేశంతో గ్రామ ప్రజలు, యువకులు ఏకమై గ్రామపంచాయతీ సర్పంచ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ యువత ఐక్యంగా, బాధ్యత కనిపించింది. గ్రామ శ్రేయస్సు, యువత భవిష్యత్తు, మహిళల భద్రత అనే ముఖ్య ఉద్దేశాలతో గ్రామంలో బెల్ట్ షాపుల నిషేధాన్ని తక్షణమే అమలు చేయాలని సర్పంచ్ని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గూడెం కుమార్ ప్రజల సూచనలకు సానుకూలంగా స్పందించారు. అక్రమ బెల్ట్ షాపు వలన కలిగే సామాజిక దుష్పరిణామాలను గుర్తించి, సమంత అధికారులతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సర్పంచ్ స్పందనకు గ్రామ ప్రజలు, యువకులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సోప్పరి సోమన్న, గ్రామపుల ప్రముఖులు అనంతల శేఖర్, సింగారం ఉప్పలయ్య, లింగమూర్తి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## అయోధ్య నగర్ ప్రజలారా ఒక్కసారి ఆశీర్వదించండి

### మహబూబ్ నగర్ 9వ వార్డులో కాంగ్రెస్ ప్రచారానికి విశేష స్పందన

### ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతున్న మల్లేశ్వరి వరుణ్



**మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా రిపోర్టర్ ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్ నగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మల్లేశ్వరి వరుణ్ కాలనీ కాలనీగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ, పెద్దల ఆశీస్సులు తీసుకొని తమ ప్రచారాన్ని కొనసాగించారు. ప్రచారం మొత్తం ఉత్సాహంగా, సానుకూల వాతావరణంలో సాగింది. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించిన మల్లేశ్వరి వరుణ్ ఈ ఒక సారి అవకాశం ఇస్తే 9వ వార్డును మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ప్రజాసేవే తమ లక్ష్యమని స్పష్టం చేస్తూ, 9వ వార్డు అభివృద్ధి కోసం మళ్లీ గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించరు

## విధి నిర్వహణలో వీరమరణం.. కానిస్టేబుల్ సౌమ్య ధైర్యానికి సీపీ సజ్జనార్ సెల్యూట్



**రంగారెడ్డి ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో దుండగులు ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్యను కారుతో ఢీకొట్టి పారిపోయారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సౌమ్య శనివారం రాత్రి నిమ్స్ ఆస్పత్రి లో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. జనవరి 23న ఈ ఘటన చోటు చేసుకొగా.. దాదాపు 9 రోజులు మృత్యువుతో పోరాడి ప్రాణాలు కోల్పోయింది. తన డ్యూటీ నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య మృతి పట్ల నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మత్తు రక్కసిని అంతం చేసేందుకు ఆమె చూపిన సాహసం వెలకట్టలేనిదని, రక్తమోడుతున్నా వెనకడుగు వేయకుండా పోరాడిన ఆమె త్యాగం నిరుపమానమని కొనియాడారు. గంజాయి మాఫియా వాహనంతో తొక్కించి కిరాతకంగా చంపడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేస్తూ, సమాజ రక్షణ కోసం ప్రాణాలర్పించిన ఆ వీరనారి ధైర్యానికి మనస్ఫూర్తిగా నివాళు లర్పించారు. ఈ ఘటన కేవలం ఒక విషాదం మాత్రమే కాదని, గంజాయి మాఫియా ఎంతలా పేట్రేగిపోతుందో చెప్పడానికి ఇది ఒక నిదర్శనమని సజ్జనార్ పేర్కొన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాల ముప్పు సమాజానికి ఎంతటి ప్రమాదకరంగా మారిందో సౌమ్య మరణం హెచ్చరిస్తోందని ఆయన ట్వీట్ చేశారు. విధి నిర్వహణలో అమరురాలైన సౌమ్య కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, మాదక ద్రవ్యాలపై పోరాటం ఆగిపోదని ఈ సందర్భంగా సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు.బి

## నవాబుపేటలో 71వ వారం ఉచిత భోజన కార్యక్రమం ఘనంగా ముగిసింది






**నవాబుపేట. ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** ఆదివారం, జేఏకే కుటుంబ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 71వ వారం ఉచిత భోజన కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. నవాబుపేట మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాలు, తండాల నుండి దాదాపు 70 గ్రామాల ప్రజలు తరలివచ్చి ఉచిత భోజనం పొందారు. ప్రతీ వారీ ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజలకు నిత్యావసర పదార్థాలతో తయారైన సువ్యవస్థిత భోజనం అందించడం జరుగుతోంది. పాల్గొన్న ప్రజలు భోజనాన్ని ఆస్వాదిస్తూ, ట్రస్ట్ పరిరక్షణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వి. నరసింహచారి, జేఏకే కుటుంబ ట్రస్ట్ చైర్మన్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ మండల పురపాలక కమిటీ చైర్మన్ మాట్లాడుతూ, "ప్రతి వారానికి ఉచిత భోజనం అందించడం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సహాయం చేయడం మా ప్రధాన లక్ష్యం. ప్రజల సంతోషం, సంతృప్తి మా ప్రేరణ" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు వందల మంది ప్రజలు పాల్గొని సామూహికంగా భోజనం చేశారని, గ్రామీణ సమాజంలో మంచి పాజిటివ్ ప్రభావం చూపిందని అధికారులు పేర్కొన్నారు. జేఏకే కుటుంబ ట్రస్ట్ ప్రతిష్టాత్మకంగా సామాజిక సేవలో కొనసాగుతూ, స్థానిక ప్రజల మద్దతు పొందుతూ ఉంటుందని వార్తా వర్గాలు తెలియజేశాయి.

# కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సమావేశం తో సిపిఐ కి ఎలాంటి సంబంధం లేదు




సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి స్పష్టం..




**భువనగిరి ఫిబ్రవరి 1. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఆదివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నిర్వహించిన విలేకరుల సమావేశం తో సిపిఐ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్తో సిపిఐ పార్టీ పొత్తు పెట్టుకోవడానికి సిపిఐ ప్రతినిధి బృందం పలు గఫాలుగా చర్చలు జరిపినప్పటికీ భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 35 కౌన్సిల్ సీట్లలో ఒక్క వార్డు కూడా కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ సిపిఐ పార్టీని మోసం చేసిందని అన్నారు. కేవలం ఒక కో ఆప్షన్ తో సరిపెట్టుకోమని అనడం వల్ల ఆ పార్టీతో పొత్తు కుదరలేదని చెప్పారు. సిపిఐ పార్టీ భువనగిరిలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదని తెలిపారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మా పార్టీకి సంబంధం లేకుండా మాట్లాడడానికి తప్పుపట్టారు. సిపిఐ పార్టీ కాంగ్రెస్ పార్టీకి ఎట్టి పరిస్థితుల్లోనూ మద్దతు ఇవ్వదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, చెడ చంద్రయ్య, జిల్లా నాయకులు ఎండి ఇమ్రాన్, కల్లెం కృష్ణ, బండి జంగమ్మ, చెక్క వెంకటేష్, ఉప్పల ముత్యాలు, చిగుర్ల లింగం, పేరబోయిన మహేందర్, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ఏఐటిసి జిల్లా సహాయ కార్యదర్శి ఘనబోయిన వెంకటేష్, జిల్లా నాయకులు సామల శోభన్ బాబు, భాస్కర్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి చింతల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు....

# వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా...

### నీ బిడ్డగా దీవించి, గెలిపించండి....









**ఆలేరు ఫిబ్రవరి 1. (అఖండభూమి న్యూస్):** వార్డు అభివృద్ధి లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న నన్ను, మీ బిడ్డగా ఆశీర్వదించి, గెలిపించాలని కోరుతూ ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని మూడు, నాలుగో వార్డులో సిపిఎం పార్టీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న మోరిగారి రమేష్, మొరిగాడి భాగ్యలక్ష్మి అజయ్ కుమార్ ఓటర్లను కలిసి, ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారినప్పటికీ పట్టణంలో మౌలిక సమస్యలు ఏమాత్రం పరిష్కృతం కాలేదని ఆరోపించారు. నిరంతరం ప్రజా ఉద్యమాలలో నిమగ్నమైన మాకు మున్సిపాలిటీ కౌన్సిలర్గా అవకాశం కల్పిస్తే, మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం పోరాడుతామని హామీ ఇచ్చారు. ప్రస్తుత ఎన్నికలలో ధన, మద్యం, కులం, మతం ప్రాతిపదికన ఓట్లు అడగడానికి వస్తున్న వారు ఎన్నికల అనంతరం తమ వ్యాపారాల కోసం మాత్రమే పదవులను ఉపయోగిస్తారని చెప్పారు. పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం ఎలాంటి పదవులు లేకుండానే పోరాడిన మాకు మున్సిపల్ కౌన్సిలర్ గా అవకాశం కల్పిస్తే మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో అభివృద్ధి కోసం పోరాడుతామని చెప్పారు. మున్సిపాలిటీ లోని అన్ని వార్డులపై అవగాహన ఉన్న మాకు యుద్ధ ప్రాతిపదికన తీసుకోవాల్సిన చర్యలు, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పని చేసే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్, నాయకులు ఘనగాని మల్లేష్, వడ్డెమాన్ బాలరాజు, చెన్న రాజేష్, గజ్జల నరసింహులు, మురిగాడి రాజు, ఐలి అంజమ్మ, శ్వేతా రెడ్డి, కంసాని రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విస్తృత బందోబస్తు





**రంగారెడ్డి ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఆదివారం సాయంత్రం 5 గంటల నుంచి 6 వరకు యెల్లంపేట్, రావల్కోల్, రాజబొల్లారం తండా మున్సిపాలిటీ పరిధిలో విస్తృత బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు మేడ్చల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు.ఇందులో భాగంగా మేడ్చల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, దుండిగల్ పోలీస్ సిబ్బంది, జోనల్ ఫోర్స్తో కలిసి రావల్కోల్ గ్రామ పరిధిలో వాహనాల తనిఖీలు, ఫుట్ ప్యాట్రోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. అనుమానాస్పద కదలికలపై నిఘా ఉంచి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశామని పేర్కొన్నారు.ప్రజలలో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు విజిబుల్ పోలిసింగ్ చేపట్టినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## సోమేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్...



**ఆలేరు ఫిబ్రవరి 1. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలుపాక గ్రామంలో గల శ్రీ చండిక సహిత సోమేశ్వర స్వామి ఆలయాన్ని, శ్వేతాంబర్ జై మందిర్ ఆలయాన్ని జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ విష్ణుమూర్తి కుటుంబ సమేతంగా దర్శించుకుని, మొక్కలు చెల్లించారు. ఈ సందర్భంగా కులంపాక గౌడ సంఘం అధ్యక్షులు మాసాపేట రాజు గౌడ్ ఎక్సైజ్ సూపర్డెంట్ విష్ణుమూర్తిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మడిపల్లి నరసింహులు గౌడ్, దూడల రమేష్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, బైరి విశ్వనాథం గౌడ్, దూడల సాగర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు...

## వినూత్న తరహాలో ప్రచారం చేసిన పాము...



**ఆలేరు ఫిబ్రవరి 1.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు కాంగ్రె పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న పాము అనిత ఆదివారం నాడు చేనేత కార్మికుల నివాసానికి వెళ్లి, మగ్గలను నడుపుతూ చేనేత కార్మికులను ఓట్లు అభ్యర్థించారు. అనంతరం బీడీ కార్మికుల దగ్గరకు వెళ్లి, బీడీలు చేస్తూ వారితో ముచ్చటించారు. కౌన్సిలర్ గా అవకాశం కల్పిస్తే బీడీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుత ఎన్నికలలో నిరుపేద కుటుంబానికి చెందిన నా సేవలను గుర్తించి, పోటీ చేసే అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ధన బలం, మద్యం పంపకాలతో ప్రజలను మభ్య పెట్టేందుకు వస్తున్నారని ఆరోపించారు. నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న తనకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు ప్రకటించి, ఓట్లు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ శ్రేణులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## సీనియర్ నటుడు రఘునాథ రెడ్డి కన్నుమూత



**ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** తెలుగు సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. సీనియర్ నటుడు రఘునాథరెడ్డి కన్నుమూశారు. నెల రోజుల క్రితమే కుమారుడు గుండెపోటుతో మరణించడంతో ఆయన తీవ్ర మానసిక వేదనకు గురయ్యారు. అదే బాధతో శనివారం రాత్రి ఆయనకు కూడా గుండెపోటు రావడంతో తుదిశ్వాస విడిచారు. రఘునాథరెడ్డి సుమారు 350 చిత్రాల్లో నటించారు. ఆయన మృతిపట్ల సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు...

## గంగాపూర్ లోని వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ దండే విఠల్.

### శాలువా తో ఘనంగా సన్మానం చేసిన ఆలయ కమిటీ.



**జాడి దిలీప్ కుమార్ జిల్లా బ్యూరో ఇంచార్జి ప్రతినిధి రెబ్బెన ఫిబ్రవరి 01 (అఖండ భూమి న్యూస్):** రెబ్బెన మండలంలోని గంగాపూర్ గ్రామంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి విచ్చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ను దేవాదాయ కమిటి సభ్యులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండే విఠల్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## జెత్వాన్ బుద్ధ విహార్ లో ఘనంగా సంత్ రవి దాస్ 571వ జయంతి.






**జాడి దిలీప్ కుమార్ జిల్లా బ్యూరో ఇంచార్జి ప్రతినిధి.వాంకిడి పిబ్రవరి 01 అఖండ భూమి న్యూస్:** కొమురంభీం, ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం లోని జేత్వాన్ బుద్ధ ఆదివారం సంత్ రవి దాస్ 571వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంత్ రవి దాస్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ భారత దేశంలో అణగారిన వర్గాల అభివృద్ధికి బాటలు వేసిన మహాను భావుడు సంత్ రవి దాస్ మహారాజ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్,భారతీయ బౌద్ధ మహాసభ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు దుర్గం దుర్గాజి, ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, ఉపాధ్యక్షులు దుర్గం సునీల్ కుమార్, కార్యదర్శి రోషన్,మాజీ డివిఎంసి సభ్యులు దుర్గం శ్యామ్ రావు,సమాజ్ అధ్యక్షులు రాజేశ్వర్ ఉప్రే, నాయకులు అరుణ మహుల్కర్, రమేష్ ,మనోజ్ ప్రశాంత్, అమల్ దుర్గే,స్వాగత్, తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.